RNI No.TELTEL/2005/16755
# ప్రజాబలం
PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 10 ఫిబ్రవరి 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:211

# బీజేపీ, బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ ఫైర్..
# 'గల్లీ ఎన్నికకు మోదీ వచ్చి మోరీ తీస్తారా?'

మున్సిపల్ ఎన్నికల వేళ బీజేపీ, బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

కేంద్రం నిధుల కేటాయింపులో తెలంగాణపై తీవ్ర వివక్ష చూపుతోందని ఆరోపణ

పదేళ్ల బీఆర్ఎస్ పాలనే నేటి సమస్యలకు కారణమని, వారితో బీజేపీకి రహస్య బంధం ఉందని వ్యాఖ్య

తమ రెండేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని, అభివృద్ధి చేసి చూపించామని వెల్లడి

మూడు పార్టీల పాలనను బేరీజు వేసుకుని ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి



మున్సిపల్ ఎన్నికల వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ప్రతిపక్షాలైన బీజేపీ, బీఆర్ఎస్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పన్నెండేళ్ల బీజేపీ, పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య త్రిముఖ పోటీ నెలకొందని తెలిపారు.

బీజేపీపై ఘాటు విమర్శలు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "మనం కేంద్రానికి పన్నుల రూపంలో రూపాయి ఇస్తే, తిరిగి మనకు 42 పైసలే ఇస్తున్నారు. అదే ఉత్తరాది రాష్ట్రాలైన బీహార్‌కు రూ.6.06, యూపీకి రూ.2.90 ఇస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలపై ఈ వివక్ష ఎందుకని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా మోదీని ప్రశ్నించారా?" అని నిలదీశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని 2014లో హామీ ఇచ్చి మోసం చేశారని గుర్తుచేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో వరద బాధితులకు కారుకు కారు, బైకుకు బైకు ఇస్తామని చెప్పిన బీజేపీ నేతలు, ఆ తర్వాత ఆ హామీని గాలికొదిలేశారని విమర్శించారు. "గల్లీ ఎన్నికకు ప్రధాని మోదీకి ఏం సంబంధం? ఆయనేమైనా వచ్చి మోరీలు తీస్తారా?" అంటూ ఎద్దేవా చేశారు.

బీఆర్ఎస్‌ను యాసిడ్‌తో కడగాలి

గత పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన బీఆర్ఎస్, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతోందని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. "పదేళ్ల పాటు సర్పంచ్ నుంచి మున్సిపల్ వరకు పెత్తనం చెలాయించి, సమస్యలకు కారణమైన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులే ఇప్పుడు పరిష్కరిస్తామని చెప్పడం హాస్యాస్పదం. అహంకారంతో గంజాయి, కొకైన్ తీసుకున్న వారిలా మాట్లాడుతున్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ ద్వారా వందల కోట్లు దోచుకున్నారు. విచారణకు పిలిస్తే ముసుగులు వేసుకుని వెళుతున్నారు" అని తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీలది 2023 వరకు విడదీయలేని బంధమని, నోట్ల రద్దు నుంచి రైతు చట్టాల వరకు అన్నింటికీ బీఆర్ఎస్ మద్దతిచ్చిందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను అరెస్టు కాకుండా బీజేపీనే కాపాడుతోందని, యాసిడ్ పోసి కడిగితే తప్ప రాష్ట్రానికి పట్టిన బీఆర్ఎస్ పీడ వదలదని సంచలన వ్యాఖ్యలు చేశారు.

రెండేళ్లలో చేసి చూపించాం

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక హామీలను నెరవేర్చిందని రేవంత్ రెడ్డి వివరించారు. "ఉద్యోగులకు మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నాం. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. రైతు రుణమాఫీ పూర్తి చేసి, వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. ఇందిరమ్మ ఇళ్ల కింద రూ.5 లక్షల సాయం అందిస్తున్నాం" అని తమ ప్రభుత్వ విజయాలను ఏకరువు పెట్టారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ సమస్యలకు పరిష్కారం చూపించామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో పోరాడతామని స్పష్టం చేసిన సీఎం, మరో ఎనిమిదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించి గెలిపిస్తే, అభివృద్ధి చేసే పూర్తి బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# తెలంగాణలో ముగిసిన ఎన్నికల ప్రచారం.. 11వ తేదీన పోలింగ్

రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు 11వ తేదీన పోలింగ్

ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 వరకు పోలింగ్

ఈ నెల 13న ఓట్ల లెక్కింపు




తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎల్లుండి పోలింగ్ జరగనుంది. ఈరోజుతో ప్రచారం ముగియడంతో రాష్ట్రంలో మైకులు మూగబోయాయి. ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది.అనివార్యమైతే ఈ నెల 12న రీపోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13 ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. గెలిచిన వారు మరుసటి రోజు వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది.

## జోగిపేట మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగిరేది కాయం.!

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

వార్తా 2 లో

## మధిరను రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా, మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం నా సంకల్పం.


వార్తా 3 లో

రాజకీయాలు కాదు,అభివృద్ధే మా లక్ష్యం

భట్టీ విక్రమార్క

# డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి : సిఎస్ రామకృష్ణారావు



హైదరాబాద్, ఫిబ్రవరి 9 : రాష్ట్రంలో డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబ్కేదర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షాసమావేశం జరిగింది.

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ సలహాదారుడు, అగ్రిస్టాక్ చీఫ్ నాలెడ్జ్ ఆఫీసర్ రాజీవ్ చావ్లా (రిటైర్డ్ ఐఎఎస్) అధ్యక్షతన సమావేశం జరిగింది. రెవెన్యూ కార్యదర్శి లోకేశ్‌కుమార్, వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ స్పెషల్ సెక్రెటరి రాజీవ్‌గాంధీ హన్మంతు,ఇతర సీనియర్ అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ మార్చి 15వ తేదీలోగా డిసిఎస్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, ఎన్ ఐసి అధికారుల సహకారంతో సర్వేను పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రంలో 10, 877 గ్రామాల్లో డిసిఎస్ సర్వే చేపట్టడం జరిగిందని అధికారులు తెలిపారు. సీజినల్ డిజిటల్ క్రాప్ సర్వే వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలకు ఉపకరిస్తుందని, అదేవిధంగా స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి(జిఎస్‌డిపి) గణాంకాలకు ఈ సర్వే ఉపయుక్తంగా ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. దేశంలోని యుపి, బీహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, ఒడిశా తదితర రాష్ట్రాల్లో డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ పూర్తి అయిందని కేంద్ర ప్రభుత్వ సలహాదారుడు రాజీవ్ చావ్లా తెలిపారు. అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.వ్యవసాయశాఖ సంచాలకులు గోపి ఇప్పటి వరకు చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే వివరాలను ఉన్నతాధికారులకు వివరించారు.

ఈ సమావేశంలో కార్యదర్శులు లోకేశ్‌కుమార్, సురేంద్రమోహన్, రాజీవ్‌గాంధీ హన్మంతు, వ్యవసాయశాఖ సంచాలకులు గోపి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# మేడారం హుండీల లెక్కింపు... ఐదు రోజుల్లో రూ.11.83 కోట్ల ఆదాయం

ఐదు రోజుల్లో 788 హుండీల లెక్కింపు

ఈరోజు 163 హుండీలను లెక్కించగా 1.12 కోట్ల ఆదాయం

మిగిలిన హుండీల లెక్కింపునకు మరో రెండు రోజులు పట్టే అవకాశం




మేడారం సమ్మక్క సారక్క జాతరకు సంబంధించిన హుండీల లెక్కింపు కొనసాగుతోంది. నేటితో హుండీల లెక్కింపు ఐదో రోజుకు చేరుకుంది. ఇప్పటి వరకు 788 హుండీలను లెక్కించగా రూ.11.83 కోట్ల ఆదాయం వచ్చింది. ఈరోజు 163 హుండీలను లెక్కించగా రూ.1.12 కోట్ల ఆదాయం సమకూరింది. మిగిలిన హుండీల లెక్కింపునకు సుమారు రెండు రోజులు పట్టవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు.

మంత్రి కొండా సురేఖ గత గురువారం కొబ్బరికాయ కొట్టి హుండీల లెక్కింపును ప్రారంభించారు. క్రితంసారి మేడారం జాతర ద్వారా రూ.13 కోట్ల ఆదాయం సమకూరింది. హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో లెక్కిస్తున్నారు. హుండీల లెక్కింపు పూర్తయ్యాక బంగారం, వెండి వస్తువుల విలువను నిర్ధారిస్తారు.

ప్రజాబలం

10 ఫిబ్రవరి 2026 మంగళవారం

# ఇక గల్ఫ్ దేశాలే

ప్రపంచ వాణిజ్య యుద్ధాలు, ట్రంప్ టారిఫ్ వార్‌తో ప్రపంచ వ్యాప్తంగా సప్లయ్ చైన్ దెబ్బతింటోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కారణంగా చాలా దేశాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. భారత్‌పై ట్రంప్ 2.0 విధించిన టారిఫ్‌లతో ఫార్మా, టెక్సటైల్, జెమ్స్ తదితర రంగాలు ఒడిదుడుకులకు లోనయ్యాయి. చాలా మంది ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ తరుణంలో మోదీ తన చాణక్యంతో వ్యాపార విస్తరణపై దృష్టి పెట్టారు. అమెరికాను మించిన ఒప్పందాలు చేసుకుంటూ టారిఫ్‌ల ప్రభావం భారత్‌పై పడకుండా చేశారు. ఆస్ట్రేలియా, యూకే, యూఏఈ, యురోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నారు. దీంతో షాక్ అయిన ట్రంప్ ఇప్పుడు దిగి వచ్చారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి సై అంటున్నారు. అదీ మనం చెప్పినట్లుగా, మన కండీషన్స్ అంగీకరిస్తూనే.ప్రపంచ వాణిజ్య యుద్ధాల మధ్య భారత్, యూరోపియన్ యూనియన్, అమెరికాతో ఒప్పందాల తర్వాత గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ)లోని ఆరు దేశాలతో ఫ్రీ ట్రేడ్ ఒప్పంద చర్చలు ప్రారంభించింది. యూఏఈ, ఒమాన్‌తో ఇప్పటికే అమలులో ఉన్న ఒప్పందాలు ఆధారంగా, సౌదీ అరేబియా, ఖతర్, కువైత్, బహ్రెయిన్‌తో సంబంధాలు బలోపేతమవుతాయి. ఈ చొరవ భారత విదేశీ వ్యాపార వ్యూహానికి కొత్త ఊపిరి పోస్తుందిఒప్పందం విజయవంతమైతే, ఆహార ఉత్పత్తులు, ఫార్మా, టెక్నాలజీ ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. గల్ఫ్ దేశాల నుంచి ఇన్వెస్ట్‌మెంట్‌లు మాన్యుఫాక్చరింగ్, ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల్లో ప్రవేశిస్తాయి. ఇది ఉద్యోగాలు, జీడీపీ వృద్ధికి దోహదపడుతుంది. ఇప్పటికే యూఏఈతో విస్తరణ జరిగిన మోడల్, మిగతా దేశాలకు మార్గదర్శకంగా పనిచేస్తుంది. రు నెలలుగా ట్రంప్ భారత్‌ను ఇబ్బంది పెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మోదీపై, భారత్‌పై విమర్శలు చేస్తున్నారు. అయితే మన సహనం మోదీకి చికాకు తెప్పించింది. చివరకు మోదీ వద్దకు ట్రంపే దిగివచ్చేలా చేసింది. ట్రంప్ టారిఫ్ వార్ నుంచి వెనక్కి తగ్గారు. 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. ఇక నెలులగా జరుగుతున్న వాణిజ్య ఒప్పందం చర్చలు కొలిక్కి వచ్చాయి. మొదటి దశ వాణిజ్య ఒప్పందం ఆమోదం పొందింది. ఈమేరకు రెండు దేశాలూ ఐక్యంగా ప్రకటన విడుదల చేశాయి. పరస్పర ప్రయోజనాలు కలిగించే పూర్తి ఒప్పందానికి పునాది వేశాయి.తాజాగా కుదిరిన మధ్యంతర ఒప్పందంపై కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. ఈ ఒప్పందాన్ని భారత వాణిజ్య చరిత్రలో మైలురాయిగా ప్రకటించారు. ఇది దేశ ఎగుమతులకు 30 ట్రిలియన్ డాలర్ల అవకాశాలు తెరుస్తుందని చెప్పారు. ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), రైతులు, చేపలు పట్టేవారికి గణనీయ ప్రయోజనాలు చేకూరుతాయి. ఎగుమతుల పెరుగుదలతో దేశవ్యాప్తంగా మహిళలు, యువతకు అనేక ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది.భారత్?అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో దుస్తులు, చర్మ సామగ్రి, జుట్టు ఉత్పత్తులు, ప్లాస్టిక్, రబ్బర్ వస్తువులు, కొన్ని రసాయనాలు, ఇంటి అలంకార వస్తువులు, చేతి పని నైపుణ్య ఉత్పత్తులు, ఎంపికైన యంత్రసామగ్రి ధరలు తగ్గుతాయి. అమెరికన్ పరిశ్రమ వస్తువులు, కొన్ని పండ్లు, సోయాబీన్ ఆయిల్, వైన్ వంటి వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ టారిఫ్‌లను తొలగించనుంది లేదా తగ్గిస్తుంది. మరోవైపు, భారత జనరిక్ మందులు, రత్నాలు, వజ్రాలు, విమాన భాగాలపై అమెరికా సుంకాలు ఎత్తేసే అవకాశం ఉంది.భారత్, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపుతుందని అమెరికా పేర్కొంది. బదులుగా అమెరికా నుంచి పెద్ద మొత్తంలో ఇంధనం, గ్యాస్ దిగుమతి చేస్తామని భారత్ అంగీకరించింది. 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికన్ దిగుమతులకు మార్గం సుగమం అవుతుంది. ఇక భారత్?ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పాకిస్తాన్‌కు తీవ్ర నష్టం కలిగిస్తోంది. అమెరికా టారిఫ్‌ల నుంచి తప్పించుకుని భారత టెక్స్‌టైల్స్, జెమ్స్ పరిశ్రమలు యూరప్ మార్కెట్‌లో ప్రవేశపెట్టుకుంటున్నాయి. పాక్ నుంచి యూరప్‌కు సంవత్సరానికి 9 బిలియన్ డాలర్ల ఎగుమతుల్లో టెక్స్‌టైల్స్, అపారెల్‌లు ప్రధానం. పన్ను రహిత భారత ఎగుమతులు పోటీని పెంచుతాయి.పాక్ ఎగుమతుల్లో 66% పన్ను రహితం, సంవత్సరానికి 7 బిలియన్ డాలర్ల టెక్స్‌టైల్స్ ఎగుమతులే. భారత్?ఈయూ ఒప్పందంతో ఇవి సగానికి పడిపోవచ్చు. కోటి మంది ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉంది. పాకిస్తాన్ కామర్స్ మంత్రి, టెక్స్‌టైల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భారత డీల్ పాకిస్తాన్‌కు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు.అమెరికా మార్కెట్ నష్టాన్ని భారతం యూరప్‌తో భర్తీ చేసుకుంది, ఇక పాకిస్తాన్ యూరప్ ఎగుమతుల కోసం భారత ఎగుమతులతో పోటీ పడాల్సిన పరిస్థితి. ట్రంప్ సంబంధాలు ఆర్థిక లాభాలు ఇవ్వకపోగా, భారత వాణిజ్య వ్యూహం పాక్ వస్త్ర పరిశ్రమను చావుదెబ్బ కొట్టింది.గల్ఫ్ దేశాలు ప్రపంచ ఇంధన వనరుల 40% నియంత్రిస్తున్నాయి. ఈ ఒప్పందం భారత ఇంధన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. వాణిజ్య రక్షణను పెంచుతుంది. గల్ఫ్ దేశాలు ఆయిల్ ఆధారిత ఆర్థిక వ్యవస్థల నుంచి డైవర్సిఫై అవుతున్న సమయంలో, భారత మార్కెట్ వారికి ఆకర్షణీయంగా మారుతోంది. ఇది ద్వైపాక్షిక వ్యాపారాన్ని రెట్టింపు చేసే అవకాశం ఉంది.టారిఫ్ ఆంక్షలు, నిబంధనల సమన్వయం సవాళ్లుగా ఉన్నాయి. అయితే, వ్యూహాత్మక బలం, మ్యూచువల్ లాభాలు చర్చలను వేగవంతం చేస్తాయి. విజయం సాధిస్తే, భారత వాణిజ్యం మెరుగుపడుతుంది. గ్లోబల్ అనిశ్చితుల మధ్య భారత ఆర్థిక స్థిరత్వాన్ని బలపరుస్తుంది.

# జోగిపేట మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగిరేది కాయం.!

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ









**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 9 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** :అందోల్ – జోగిపేట మున్సిపాలిటీ లో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా రెండవ రోజు ఆదివారం ప్రచారం నిర్వహించారు, ఈరోజు సోమవారం కూడా, మంత్రి దామోదర్ రాజనర్సింహ, అందోల్,– జోగిపేటలో, అన్ని మునిసిపల్ వార్డులలో ప్రచారం నిర్వహించారు, మున్సిపాలిటీలోని 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినీ శ్రీమతి తుపాకుల మీనా, కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు, అనంతరం 4వ వార్డు అభ్యర్థినీ తిరుమల కల్పన, 5వ వార్డు అభ్యర్థిని శ్రీమతి కొత్తగొల్ల మాధవి, 6వ వార్డు అభ్యర్థినీ శ్రీమతి రాచకొండ జ్యోతి, 8వ వార్డు అభ్యర్థి బండ్ల సంతోష్,1వ వార్డు అభ్యర్థి గడ్డి అరుణ్ కుమార్, గార్లకు మద్దతుగా ఆయా వార్డులలో పాదయాత్రగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు,వార్డులలో మహిళలతో సమావేశం నిర్వహించారు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ, వివరించారు,ఆందోల్ – జోగిపేట, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు, మున్సిపాలిటీలో ఉన్న మహిళా సంఘాలతో చర్చించారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామన్నారు, మున్సిపాలిటీలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రేషన్ కార్డుల జారీ, ఉచిత బస్సు, ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు, మంత్రి దామోదర్ రాజనర్సింహ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా అన్ని వార్డులలో ఇంటింటికి ప్రచారం మంత్రి దామోదర్ రాజనర్సింహ నిర్వహించారు, మహిళలు, పెద్దలు, ఓటర్ల నుండి విశేష స్పందన వస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు, ఆందోల్ – జోగిపేట,మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో కైవసం చేసుకుంటుందని, ఆశాభావం వ్యక్తం చేశారు, పార్టీ కార్యకర్తలు సమన్వయంతో ఓటర్లను కలిసి,పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం , అభివృద్ధి , మహిళలకు వడ్డీలేని రుణాలు, విద్య , వైద్య,రంగాల అభివృద్ధికి చేస్తున్న కృషి ని మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు, ఆందోల్ – జోగిపేట, లో 150,పడకల ఆధునిక ఆసుపత్రి నిర్మాణం, నర్సింగ్ కాలేజీలు, పాలిటెక్నిక్ కాలేజీలు,కేజీబీవీలు, మోడల్ స్కూల్,లతో విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు,స్థానికంగా మహిళలకు ఉపాధి కల్పించేందుకు కుటీర పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు, అందోల్ – జోగిపేట, మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అన్ని వార్డులలో భారీ మెజారిటీ తో గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు,ఈ ప్రచారం లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, పిసిసి కమిటీ పర్యవేక్షకులు కైలాష్ కుమార్ , కృష్ణా రెడ్డి , పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు శేషారెడ్డి ,పార్టీ నాయకులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# వైద్య శిబిరానికి స్పందన









**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గోషామహల్ నియోజక వర్గంలోని గన్‌ఫౌండ్రీ డివిజన్ సుల్తాన్‌బజార్ బడీచౌడీలో ట్వింకిల్ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారంనాడు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఓమ్ని,రెనోవ, వి విజన్ ఐ సెంటర్ల సహకారంతో నిర్వహించిన శిబిరంలో వందలాది మంది వైద్య సేవలు పొందారు. రక్తదాన శిబిరంలో సుమారు 56 మంది స్వచ్ఛందగా ర్తదానం చేశారు. ఫౌండేషన్ హైర్మన్ దుర్గాదేవి, ఎండీ ఎం.గోపీ యదవ్, ప్రధాన కార్యదర్శి కె,శ్రీదేవి గౌడ్ కాంగ్రెస్ నాయకులు ఆర్ఏ.వినోద్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ మినిస్టర్ కప్ 2025







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 09:**తెలంగాణ ప్రభుత్వం మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో చీఫ్ మినిస్టర్ కప్ 2025 జిల్లా స్థాయి క్రీడోత్సవాలు తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్ లో ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయేందర్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ , శ్రీమతి మమత, తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ఓ ఎస్ డి, శ్రీమతి ఐ. విజయ కుమారి జిల్లా విద్యాశాఖ అధికారి మరియు పిఈటిలో తో ప్రారంభించడం జరిగింది.

ఈరోజు తేదీ: 09.02.2026 జరిగిన పోటీలు కబడి, వాలీబాల్, కో కో, ఫుట్బాల్ అండ్ సైక్లింగ్ నిర్వహించడం జరిగింది సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పంపించడం జరుగుతుంది అని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతి (మొదటి బహుమతి ఒక లక్ష రూపాయలు, రెండో బహుమతి 75000, మూడో బహుమతి 50,000) ఉంటుంది అని తెలిపారు.

## కీసర బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బందులేకుండా పటిష్ట ఏర్పాట్లు

## విఐపి దర్శనాల వల్ల సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 09:**కీసర శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవా లలో విఐపి దర్శనాలతో సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. కీసర శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 13 వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో సోమవారం కీసర గుట్టకు వెళ్ళిన కలెక్టర్ మన చౌదరి, మల్కాజ్గిరి డిసిపి శ్రీధర్ , ట్రాఫిక్ డిసిపి రాహుల్ రెడ్డి ఐపీఎస్, ఆర్డిఓ రాజేష్, ఆలయ కమిటీ చైర్మన్ తటాకం వెంకటేశ్, ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు పూర్ణ కుంభంతో కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గల సమావేశ మందిరంలో కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు క్యూలైన్ లను పెంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ బస్సులు పెంచాలన్నారు. భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులకు అత్యవసర చికిత్సకై అవసరమైన వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉండాలన్నారు. బ్యారీకేడ్, దర్శనం క్యూ లైన్, పార్కింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని,




ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నాయని అందుకు జాతరలో భక్తులకు అందుబాటులో అవసరమైన అన్ని చోట్ల త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స్ వారికీ తెలిపారు. జాతరలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దర్శనార్థం వచ్చే వృద్ధులు దివ్యాంగులకు ప్రత్యేక వాహన సదుపాయం కల్పించాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు సూచించారు. జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని అందుకు సంబంధించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని ఈ విషయంలో అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. కీసర గుట్ట బ్రహ్మోత్సవాల జాతరలో పూజ సామాగ్రి , ఆహార పదార్థాల నుంచి మొదలుకొని అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబంధించి ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులు వ్యాపారులకు తెలపాలన్నారు. జాతర రోజుల్లో ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్ను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కీసర ఆలయంకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆలయ ఈవో, చైర్మన్ కు తెలిపారు. మహాశివరాత్రికి కీసరగుట్టలో రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి విజయవంతం చేయాలని కలెక్టర్ సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో శ్రీశైలం పిలుపు ఉపసంహారణ

హైదరాబాద్ శ్రీశైలం పాతాళ గంగలో అక్రమంగా నిర్మించిన దర్గాను తొలగించాలని పిబ్రవరి 14న చలో శ్రీశైలం పిలుపును ఉపసంహరించుకుంటున్నట్లు పలు హిందు సంఘాలు స్పష్టం చేశాయి.

హైద్రాబాద్, హైదర్ గుడాలో పలు ధార్మిక హిందు సంఘాలు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నేతలు మాట్లాడుతూ...శ్రీశైలం పాతాళ గంగలో అక్రమంగా నిర్మించిన దర్గాను తొలగించాలని పిలుపునిచ్చిన హిందు సంఘాల ఒత్తిడి మేరకు ప్రభుత్వం ఆ దర్గాను తొలగించింది. దాంతో తాము ఇచ్చిన చలో శ్రీషేలం పిలుపును ఉపసంహరించుకుంటున్నామని తెలియజేశారు. హిందువులు, శివ సాధువులు అందరి ఐక్యమత్య పోరాటంతో ఈ దర్గాను తొలగించారని,ఈ విజయం అన్ని హిందు సంఘాల విజయం అని తెలిపారు.

హిందు ఆలయాల పై,ఆలయాల భూములను ఆక్రమించిన ఘటనలపై హిందువులందరు ఏకంమై హిందువు ఆలయాలను పరిరక్షించాలని అన్నారు. ,అక్రమార్కులపై ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని కోరారు

## అంబటి రాంబాబు కి 22 వరకు రిమాండ్

గుంటూరు .మాజీ మంత్రి అంబటి రాంబాబు కి కోర్టు ఈ నెల 22 వరకు రిమాండ్ విధించింది. దాంతో అయనను పోలీసులు గుంటూరు కోర్ట్ నుంచి రాజమండ్రికి తరలించారు. మాజీ మంత్రి అంబటిని మాజీ హోం మంత్రి వనిత కలిసారు. కోర్టు ప్రాంగణలో రాంబాబు కుటుంబ సభ్యులు తో మాట్లాడారు.

## 4వ వార్డులో కాంగ్రెస్ జెండా ఖాయం... మోసకారి మాటలు నమ్మకండి. కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ మొయిజ్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని 4వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి ఓటు వేయాలని కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ మొయిజ్ విజ్ఞప్తి చేశారు,విలేకరులతో మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ ఒక నియంతలా వార్డు ప్రజలను ఇబ్బందులకు గురి చేశాడు, వార్డులో వేయవలసిన రోడ్డు ప్రభుత్వ సొమ్ముతో తన ఇంటి చుట్టూ వేసుకొన్నాడు, చెత్త బండి రావటం వలన నిద్ర భంగం కలుగుతుంది అని మున్సిపల్ సిబ్బందిని భయపెట్టి కాలనిలో చెత్త బండి రాకుండా చేశాడు, వార్డులో ఏం పని లేదు అని చెప్పుకున్నాడు కానీ దాదాపు 85 శాతం పనులు జరగాల్సి ఉంది,వార్డులో మౌలిక వసతులు లేక చాలా రకాలుగా ఇబ్బందులు పడుతున్నాం ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి,కావున వార్డు ప్రజలరా నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా 8 కోట్ల నిధులతో, మంచి నీటి సరఫరా,రోడ్లు,డ్రైనేజీ పనులు,వీధి దీపాలు,కాలనిలో బోర్లు,దుర్గ ఫంక్షన్ హాల్ వెనకాల గణేష్ కట్ట నిర్మిస్తా,మీకు అందుబాటులో ఉండి మీకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించలని అన్నారు.

## మధిరను రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా, మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం నా సంకల్పం. రాజకీయాలు కాదు,అభివృద్ధే మా లక్ష్యం

## భట్టి విక్రమార్క



**ఖమ్మం ప్రజాబలం ప్రతినిధి:**మధిర సమగ్ర అభివృద్ధికి అవసరమైన అనేక పనులకు ఇప్పటికే అనుమతులు తీసుకువచ్చాం. ఆ పనులు నాణ్యతతో, ప్రణాళికాబద్ధంగా అమలు కావాలంటే మంచి పాలకవర్గం అవసరం. అందుకే కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్నికల అనంతరం అన్ని వర్గాల ప్రముఖులతో రాజకీయాలకు అతీతంగా మధిర పట్టణ అభివృద్ధి అథారిటీని ఏర్పాటు చేసి, వారి సూచనలతో పట్టణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తాం.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇండస్ట్రియల్ పార్కుల్లో స్థలాల కేటాయింపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తీసుకున్న నిర్ణయాలు.భారీ వరదల నివారణకు రిటైనింగ్ వాల్, వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్, అండర్ గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ వంటి పనులతో మధిర భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నాం.మధిర ప్రజలు వరుసగా నాలుగు సార్లు నాకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక ఒ విద్యుత్ శాఖల మంత్రిగా ఉన్న ఈ అవకాశాన్ని మధిర అభివృద్ధికి వినియోగిద్దాం. మీ అమూల్యమైన ఓటుతో మధిర అభివృద్ధి రథాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్దాం.

# మళ్లీ ఎలక్షన్ ఫీవర్.. స్థానిక సంస్థలకు ఎన్నికలు.

విజయవాడ, ఫిబ్రవరి 9, ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కసరత్తు ప్రారంభమైంది. ఓటర్ల జాబితా తయారీ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. జనవరి ఒకటో తేదీ ప్రామాణికంగా ఓటర్ల జాబితా నవీకరించాలని.. మార్చి 9వ తేదీ నాటికి ఓటర్ల తుది జాబితా ప్రకటించాలని కలెక్టర్లను ఎన్నికల సంఘం ఆదేశించింది. మరోవైపు ఏపీలో మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం మార్చి 17తో ముగియనుంది. అలాగే గ్రామ పంచాయతీలో పదవీకాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగియనుంది.ఏపీలో మళ్లీ ఎన్నికల హడావిడి మొదలు కానుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలైంది. ఒకటి రెండు నెలల్లో ఏపీలోని పంచాయతీలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా కొత్త ఓటర్ల జాబితా రూపకల్పన కోసం ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం నోటిఫికేషన్లు జారీ చేసింది. ఓటర్ల జాబితా తయారీని వెంటనే ప్రారంభించాలని.. మార్చి నెల 9వ తేదీన ఫోటోలతో సహా ఓటర్ల తుది జాబితాను ప్రచురించాలని జిల్లా కలెక్టర్లకు ఎస్ఈసీ నీలం సాహ్ని ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు సీఈవో కార్యాలయం నుంచి అసెంబ్లీల వారీగా ఓటర్ల జాబితాలు సేకరించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. ఆ వివరాలను సర్వర్లలో రికార్డు చేసింది.మరోవైపు మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులకు లాగిన్లు ఇచ్చారు. ఈ లాగిన్ల ద్వారా జాబితాలు సేకరించుకుని.. వాటిలో నుంచి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగానే ఓటర్ల జాబితా తయారు చేయనున్నట్లు తెలిపింది. 2026 జనవరి ఒకటో తేదీని ప్రామాణికంగా తీసుకుని ఓటర్ల జాబితా అప్ డేట్ చేయాలని సూచించింది.ఏపీలో 123 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయి. 87 నగర పంచాయతీలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం మార్చి 17తో ముగుస్తుంది. ఇక 36 పట్టణ స్థానిక సంస్థలలో కోర్టు కేసులు, ఇతర కారణాలతో ఎన్నికలు జరగలేదు. ఈ నేపథ్యంలోనే ఈ రెండూ కలిపి 123 పట్టణ స్థానిక సంస్థలలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.వీటిలోని వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితా తయారు కానుంది. అలాగే ఏపీలోని 13,098 పంచాయతీల పదవీ కాలం ఏప్రిల్ రెండో తేదీతో ముగియనుంది. 253 పంచాయతీల్లో వివిధ కారణాలతో ఎన్నికలు నిర్వహించలేదు. తాజాగా మొత్తంగా 13,351 పంచాయతీలలోనూ ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ల జాబితా సిద్ధం చేయనున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి

# టీడీపీలో ఫైర్ బ్రాండ్ మహిళా లీడర్లు

విజయవాడ, ఫిబ్రవరి 9, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ విజయ పరంపరకు మహిళా నేతలు నేడు అసలైన పిల్లర్లుగా నిలుస్తున్నారు. ముఖ్యంగా రెడ్డప్పగారి మాధవీరెడ్డి, మంత్రి సవిత, హోంమంత్రి వంగలపూడి అనిత, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, మంత్రి సంధ్యారాణి వంటి నేతలు నేడు అసెంబ్లీలోనూ, బయటా తమ గళాన్ని వినిపిస్తూ ప్రత్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. వీరిలో కొందరు రాజకీయ వారసత్వంతో వచ్చినా, మరికొందరు సామాన్యులుగా రాజకీయాల్లోకి వచ్చినా.. తమదైన శైలిలో అరాచక శక్తులపై పోరాడుతూ పార్టీలో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్నారు.రాయలసీమ గడ్డపై భూమా అఖిలప్రియ, గౌరు చరిత రెడ్డి వంటి వారు చూపుతున్న తెగువ రాజకీయాన్ని మరో స్థాయికి తీసుకువెళ్లింది. అరాచక పార్టీగా ముద్రపడిన వైసీపీ నాయకుల బెదిరింపులకు వెరవకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా నిలవడంలో వీరు ముందుంటున్నారు. అలాగే గౌతు శిరీష, యువ నేత బండారు శ్రావణి శ్రీ వంటి వారు తమ వాగ్ధాటితో, కార్యదక్షతతో మెరుస్తున్నారు. వీరంతా కేవలం పదవుల కోసం కాకుండా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న తీరు టీడీపీని మహిళా పక్షపాత పార్టీగా గట్టిగా నిలబెట్టింది. గత ప్రభుత్వ హయాంలో వీరు ఎదుర్కొన్న వేధింపులు, పెట్టిన అక్రమ కేసులు వీరిని మరింతగా రాటుదేల్చాయే తప్ప ఎక్కడా వెనక్కి తగ్గించలేకపోయాయి.చంద్రబాబు నాయుడు దూరదృష్టితో టీడీపీలో మహిళలకు లభిస్తున్న ప్రాధాన్యత నేడు ఫలితాలను ఇస్తోంది. నారీ శక్తి ని కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, నిర్ణయాధికారాల్లో భాగస్వాములను చేయడం వల్లే వీరు స్వతంత్రంగా , ధైర్యంగా తమ నిర్ణయాలను వెల్లడించగలుగుతున్నారు. ఈ ఫైర్ బ్రాండ్ మహిళా నేతలు చూపిస్తున్న చురుకుదనం సోషల్ మీడియాలో సైతం సెన్సేషన్ సృష్టిస్తోంది. తమ మీద దాడి జరిగినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా.. రెట్టింపు వేగంతో కౌంటర్ ఇస్తూ ప్రత్యర్థి పార్టీలకు చుక్కలు చూపిస్తున్నారు.ఏపీ రాజకీయాల్లో ఈ మహిళా నేతలు ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. వీరంతా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదుగుతారనడంలో ఎలాంటి సందేహం లేదు. టీడీపీ బలోపేతానికి వీరు చేస్తున్న కృషి, పార్టీకి ఇస్తున్న నైతిక బలం వెలకట్టలేనిది.

ధైర్యానికి నిలువుటద్దంలా నిలుస్తూ, ప్రజాసేవలో దూసుకుపోతున్న ఈ మహిళా మణులు తెలుగు జాతి గర్వించదగ్గ నాయకురాళ్లుగా గుర్తింపు పొందుతున్నారు. అరాచకంపై వీరు సాగిస్తున్న ఈ ధర్మ యుద్ధం రాష్ట్ర ప్రగతికి , మహిళా సాధికారతకు ఒక గొప్ప నిదర్శనం.

# స్థానిక ఎన్నికలు బహిష్కరణ ఆలోచనలు?

విజయవాడ, ఫిబ్రవరి 9 ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. మున్సిపల్, పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగియగానే, వాటిని స్పెషల్ ఆఫీసర్ల పాలనలోకి వెళ్లనివ్వకుండా వెంటనే ఎన్నికలు జరిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారు. ముందుగా గ్రామ పంచాయతీలకు, ఆపై పరిషత్ ఎన్నికలకు, చివరగా మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించేలా షెడ్యూల్‌ను సిద్ధం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రతిపక్ష వైసీపీని తీవ్ర ఆందోళనలోకి నెట్టింది.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ ఎన్నికలు వైసీపీకి పెను సవాలుగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ క్యాడర్ ఇంకా కోలుకోలేదు. ఈ తరుణంలో ఎన్నికలకు వెళ్తే పరాభవం తప్పదనే భయం పార్టీ నేతల్లో కనిపిస్తోంది. ఇప్పటికే పార్టీలోని కొన్ని వర్గాలు ఈ ఎన్నికలను బహిష్కరించాలనే తీవ్ర ఆలోచన చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, ఒకసారి ఎన్నికలను బహిష్కరిస్తే గ్రామస్థాయిలో క్యాడర్ పూర్తిగా నిస్తేజమైపోతుందని, అది పార్టీ ఉనికికే ప్రమాదమని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.పోటీ చేస్తే ఓటమి భయం, తప్పుకుంటే క్యాడర్ దూరం.. ఈ విచిత్ర పరిస్థితి నుంచి బయటపడటానికి వైసీపీ న్యాయపోరాటాన్ని ఆశ్రయించే అవకాశం ఉందని భావిస్తున్నారు. వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారు లేదా ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కోర్టుల్లో పిటిషన్లు వేసి ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఎన్నికలను వాయిదా వేయడానికి చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టిన అనుభవం ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి ఎన్నికలను ఆలస్యం చేయడమే శ్రేయస్కరమని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి శ్రేణులు ఈ ఎన్నికల కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాయి. గ్రామాల్లో పట్టు పెంచుకోవడానికి ఇది సువర్ణావకాశమని భావిస్తున్న కూటమి నేతలు, క్షేత్రస్థాయిలో ప్రచారానికి సిద్ధమవుతున్నారు. వైసీపీ తన వ్యూహాలను మార్చుకోకపోతే, పంచాయతీ నుంచి మున్సిపాలిటీ వరకు ఏకపక్ష ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి ఏపీ స్థానిక ఎన్నికలు కేవలం పదవుల కోసం కాకుండా, రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం తన ఉనికిని కాపాడుకోవడానికి చేసే జీవన్మరణ పోరాటంగా మారనున్నాయి.

# సామాజిక వర్గాన్ని నమ్ముకున్న వైసీపీ...

విశాఖపట్టణం, ఫిబ్రవరి 9, ఏదైనా ఒక్కసారి చేస్తేనే వర్క్ అవుట్ అవుతుంది. పదే పదే అదే మాట అంటే ప్రజలు వినరు. తెలంగాణలో కెసిఆర్ ని తీసుకుందాం. రెండుసార్లు తెలంగాణ సెంటిమెంట్తో ఎన్నికలకు వెళ్లి గెలిచారు. కానీ మూడోసారి మాత్రం సెంటిమెంట్ తగ్గించి.. జాతీయ భావాలతో వెళ్లారు. అయినా సరే అక్కడి ప్రజలు గుర్తించలేదు. ఏపీలో కూడా అటువంటి సీన్ ఉంది. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి ఎన్నో రకాల ప్రయోగాలు చేశారు. అందులో కులప్రయోగం ఒకటి. 2014లో కాపులకు రిజర్వేషన్లు ఇస్తానని ప్రకటించారు చంద్రబాబు. ఆ ఒక్క అంశాన్ని పట్టుకొని ముద్రగడ పద్మనాభం పెద్ద ఉద్యమమే చేశారు. అది అంతిమంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూర్చింది. కానీ అదే ముద్రగడ పద్మనాభం వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమాన్ని వదిలేశారు. అదే ముద్రగడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినా మొన్నటి ఎన్నికల్లో కాపులు ఇటువైపు చూడలేదు.కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లారు ముద్రగడ పద్మనాభం. 2016 జనవరి 31న తుని కేంద్రంగా ముద్రగడ నేతృత్వంలో కాపు గర్జన సభ ఏర్పాటు చేశారు. చివరకు ఆ ఉద్యమం రైలు తగలబెట్టే వరకు వచ్చింది. ముద్రగడపై కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా తీసుకున్న కొన్ని రకాల నిర్ణయాలు కాపులను ఆకర్షించాయి. నాడు ముద్రగడపై తెలుగుదేశం ప్రభుత్వం పెట్టిన కేసులను కాపు కులం పై జరిగిన దాడిగా చిత్రీకరించడంలో జగన్మోహన్ రెడ్డి సక్సెస్ అయ్యారు. తద్వారా అప్పట్లో టిడిపి పొలిటికల్ గా భారీ డ్యామేజ్ కు గురైంది.అయితే తాజాగా అంబటి రాంబాబు అరెస్టు ఎపిసోడ్ ను కాపులపై జరుగుతున్న దాడిగా చిత్రీకరించేందుకు మరోసారి ప్రయత్నాలు మొదలుపెట్టారు. కాపులంటే చంద్రబాబుకు ఎందుకంత కక్ష? కాపు సామాజిక వర్గం నేతల మీద టిడిపి దాడులు ఏంటి? నాడు ముద్రగడపై అలా? నేడు అంబటి రాంబాబు పై ఇలా? అంటూ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విశాఖ నుంచి సంఘీభావ యాత్ర మొదలు పెట్టేసారు. 300 కార్లతో యాత్రగా బయలుదేరారు. “ నాడు ముద్రగడ మాదిరిగా అంబటి రాంబాబు ఎపిసోడ్ వర్కౌట్ కాదు. కూటమి పార్టీల తరపున ఉన్న కాపు నేతలు మౌనం మరోసారి డ్యామేజ్ కు గురి చేసే అవకాశం ఉంది. ముద్రగడ రిజర్వేషన్ ఉద్యమాన్ని.. అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఒకే గాటిలో కట్టలేం. కానీ ఎలాగైనా కాపులను మరోసారి తనవైపు తిప్పుకోవాలన్న జగన్మోహన్ రెడ్డి ఆలోచనలను కూటమి కాపు ఎమ్మెల్యేలు, మంత్రులు గుర్తించాల్సిన అవసరం ఉంది. తిప్పి కొట్టాల్సిన పరిస్థితి ఉంది. సామాజిక వర్గానికి చెందిన వంగవీటి రంగాను హత్య చేశారని, ముద్రగడ పద్మనాభాన్ని అనేక రకాలుగా వేధించారని, ఇపుడు అంబటి రాంబాబు మీద దాడి చేసి తిరిగి ఆయన మీద తప్పుడు కేసులు పెట్టారంటూ” కాపు నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్న

# గుబ్బగుర్తిలో రైతుల అందోళన

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామం వద్ద రైతులు ఆందోళన కు దిగారు. గత పది రోజుల నుంచి నాగార్జునసాగర్ కాలువ నీరు రాకపోవడంతో మొక్కజొన్న పంట ఎండిపోతుందని ఏనుకూరు పల్లిపాడు వెళ్లె రహదారిపై రాస్తారోకో చేసారు.

# సాఫ్ట్ గా మాధవ్.. ఇక పెరిగేది ఎలా

విశాఖపట్టణం, ఫిబ్రవరి 9, దక్షిణాదిలో ఏపీలో మాత్రమే బీజేపీకి చెప్పుకోదగ్గ ట్రెంఢ్ లేదు. ఒంటరిగా పోటీ చేస్తే ఒక్క సీటు కూడా వచ్చే సీన్ లేదు. అందుకే కూటమిలో భాగంగా ఉంటూనే..నవ్యాంధ్రలో కమల వికాసం కోసం ఎత్తులు వేస్తున్నారు జాతీయ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నిర్వహించడం తప్ప.. గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణం కోసం, క్యాడర్ బలోపేతం కోసం అధ్యక్షుడిగా మాధవ్ కొత్తగా చేస్తున్నదేమి లేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అధ్యక్షుడు చేపడుతున్న కొద్దిపాటి యాక్టివిటీకి కూడా పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల నుంచి కోఆపరేషన్ లేదని క్యాడర్ ఆవేదన వ్యక్తం చేస్తోంది. 2019లో ఒంటరిగా పోటీ చేసి ఓట్లు తెచ్చుకోవడం తప్ప..ఒక్క సీటు కూడా గెల్వలేకపోయింది బీజేపీ. 2024కు వచ్చే సరికి కూటమిగా జత కట్టి..అసెంబ్లీతో పాటు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏపీ నుంచి ( ఎ ా తి ని ద . ్ య ం దక్కించుకుంది.కమలనాథులు.ఇప్పటికంటే ఇంకింత బలంగా..మరింత స్ట్రాంగ్‌గా నిలబడేందుకు సరికొత్త స్ట్రాటజీస్ ప్లే చేస్తున్నారు. అందుకే ఓ చేతిలో బీజేపీ జెండా..ఇంకో చేతిలో కూటమి అజెండాతో..కలిసి నడుద్దామ్. పార్టీ కోసం కష్టపడుదామంటూ ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పిలుస్తున్నారు. కానీ సీనియర్ లీడర్లలో మాత్రం ఆ దూకుడు కనిపించట్లేదట.అదే కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు దూసుకెళ్తున్న స్పీడుగా..కమలనాథులు ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారట. దీంతో ఏపీలో బీజేపీ మినహా మిగతా రాజకీయ పార్టీలన్నీ యాక్టీవ్‌గానే ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. అధికార కూటమి కీలకంగా ఉన్న టీడీపీ..మళ్లీ పవర్‌లోకి రావాలని ఎత్తులు వేస్తున్న వైసీపీ..ఎక్కడా తగ్గట్లేదు. రేపే ఎలక్షన్స్ ఉన్నాయన్నట్లుగా ఆ రెండు పార్టీలు ఎప్పుడూ సూపర్ యాక్టీవ్‌గా ఉంటున్నాయి.జనసేన కూడా అటు పార్టీ నిర్మాణంలోనూ ఇటు పొలిటికల్‌గాను దూకుడు మీదుంది. చివరికి కాంగ్రెస్ పార్టీ కూడా ఏదొక హడావుడి చేస్తూనే ఉంటుంది. పార్టీకి క్యాడర్, లీడర్లు లేకపోయినా షర్మిల చేసే పొలిటికల్ కామెంట్స్ నిత్యం ప్రజల్లో చర్చనీయాంశం అవుతున్నాయి. కానీ ఏపీలో బీజేపీ మాత్రం అంత యాక్టీవ్‌గా కనిపించట్లేదన్న చర్చ ఉంది.ఏపీలో కూటమిలో భాగస్వామిగా ఉన్నా అటు ప్రభుత్వంలోనూ ఇటు పొలిటికల్ గాను పార్టీ యాక్టివిటీ చాలా తక్కువ. ఇక పార్టీ బలోపేతం కోసం, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బలమైన ప్రయత్నాలేమి జరగడం లేదని కార్యకర్తలే చర్చించుకుంటున్న పరిస్థితి. దీనికి కారణం బీజేపీ కీలక నేతలు సైలెంట్ మోడ్‌లో ఉండటమే అంటున్నారు.కేంద్రంలో అధికారంలో ఉంటూ..చాలా రాష్ట్రాల్లో పవర్‌లో కొనసాగుతూ..ఏపీ ప్రభుత్వంలో కీరోల్ ప్లే చేస్తున్నప్పటికీ..ఏపీలో మాత్రం ఆశించినంతగా కమలం లీడర్లు దూకుడు ప్రదర్శించడం లేదంటున్నారు. పక్కనే ఉన్న తెలంగాణలో బీజేపీ లీడర్లు అధికారంలోకి వచ్చేది తామేనని చెప్పుకుంటూ..అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్‌ను ఢీకొడుతూ ముందుకెళ్తుంటే..ఏపీ బీజేపీ లీడర్లు పార్టీని గాలికి వదిలేశారని క్యాడర్ బాణాలు ఎక్కుపెడుతోంది.ఏపీలో బీజేపీకి 12 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ఒక ఎమ్మెల్సీతో పాటు రాష్ట్ర ప్రభుత్వంలో ఒక మంత్రి ఉన్నారు. ఏపీ నుంచి గెలిచిన ముగ్గురు బీజేపీ ఎంపీల్లో భూపతిరాజు శ్రీనివాసవర్మ కేంద్రమంత్రిగా ఉన్నారు. వీరికి తోడు పార్టీలో సీనియర్ నేతలు ఉన్నారు. వీరెవరూ పార్టీ బలోపేతం కోసం ప్రత్యేక చొరవ చూపట్లేదని కార్యకర్తలే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కేంద్రం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేలా ఎలాంటి యాక్టీవిటీ చేపట్టకపోవడంతో పాటు..పొలిటికల్ ఇష్యూస్‌పై కూడా ఒక్కరూ నోరెత్తకపోవడం చర్చనీయాంశంగా మారింది. లీడర్లే సైలెంట్ మోడ్‌లో ఉండటంతో ఏపీ బీజేపీపై ప్రజల్లో చర్చకే ఆస్కారం లేకుండా పోయిందంటున్నారు. అధ్యక్షుడిగా మాధవ్ ఉన్నప్పటికీ ఆయన వాయిస్ పెద్దగా ప్రజలోకి వెళ్లడం లేదనేది రాజకీయ వర్గాల్లో చర్చ.ఇలాంటి పరిస్థితుల్లో మెల్లగా పార్టీని బలోపేతం చేసుకుంటూ పోతే చట్టసభల్లో తమ ప్రాతినిధ్యాన్ని ఇంకా పెంచుకునే అవకాశం ఉంటుంది. కానీ ఆ దిశగా ఏపీ బీజేపీ నేతలు చేస్తున్న ప్రయత్నాలేమి లేవంటున్నారు కార్యకర్తలు. త్వరలోనే స్థానిక, మున్సిపోల్స్ ఎన్నికలు రాబోతున్నాయి. స్థానిక, పురపోరు కోసం పార్టీని సన్నద్ధం చేసేందుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ద్వితీయ శ్రేణి నేతలు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారుఅధికారంతో సంబంధం లేకుండా పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలు..నేతలు..ఏపీ బీజేపీ నేతల తీరుపై తీవ్ర అసహనంతో ఉన్న పరిస్థితి. కూటమిలో టీడీపీ, జనసేన తమ పార్టీలను మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తుంటే బీజేపీ లీడర్లు మాత్రం పార్టీని పట్టించుకోవడమే మానేశారన్న విమర్శలు కమలం పార్టీలో కాక పుట్టిస్తున్నాయి.

# డైరక్ట్ ఫైట్ కు కూటమి

తిరుపతి, ఫిబ్రవరి 9, ఏపీ పాలిటిక్స్‌లో కొద్దిరోజులుగా కల్తీ నెయ్యి వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. స్పెషల్ సిట్ సుప్రీంకోర్టుకు రిపోర్ట్ సబ్‌మిట్ చేయడంతో..ఆల్ ఆఫ్ సడెన్‌గా ఏపీ రాజకీయాల్లో అగ్గి రాజుకుంది. అప్పటికే రగులుతున్న ఏపీ పాలిటిక్స్‌లో సిట్ నివేదిక అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. అప్పటినుంచి వివాదం సరికొత్త మలుపు తీసుకుంది. ఏకంగా కూటమిపై వైసీపీ ముప్పేట విమర్శల దాడికి దిగడమే కాదు..జంతువుల కొవ్వు అంటూ చేసిన వ్యాఖ్యలన్నీ తప్పేనని తేలిపోయిందని అటాక్ స్టార్ట్ చేసింది.చంద్రబాబు, పవన్ గతంలో చేసిన కామెంట్స్‌పై ఇప్పుడు దుమ్మెత్తిపోస్తూ వైసీపీ సోషల్ మీడియా, ఆ పార్టీ సానుభూతిపరులు, ఫ్యాన్ పార్టీ ముఖ్య నేతలకు తగ్గేదేలే అంటూ కూటమి టార్గెట్‌గా కామెంట్స్ చేస్తూనే ఉన్నారు. ఇంతలోనే మాజీమంత్రి అంబటి రాంబాబు నోరు జారడం..ఆయన ఇంటిపై దాడి, వెంటనే అంబటి అరెస్ట్ ఇలా అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయ్. ఈ పరిస్థితుల్లో ఎలా రియాక్ట్ కావాలో..కూటమి పెద్దలకు అర్థం కాని పరిస్థితి. కాస్త టైమ్ తీసుకుని అన్ని విషయాలను గమనించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ అటాక్ మోడ్‌లోకి దిగిపోయారు.ఇదే టైమ్‌లో అధికార కూటమి పార్టీల మధ్య సరికొత్త ఐక్యతకు రూట్ వేశారు. వైసీపీ విమర్శలు, సిట్ రిపోర్ట్, వైసీపీ నేతల ఇళ్లపై దాడి..ఇలాంటి అంశాల మధ్య కాస్త డిఫెన్స్ పడ్డట్లు కనిపించిన టీడీపీ, జనసేన, బీజేపీలు ఎదురుదాడికి దిగాయి. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం భక్తుల సెంటిమెంట్‌కు సంబంధించిన అంశంగానే కాకుండా, రాజకీయ అస్తిత్వ పోరాటంగా మారింది. స్టార్టింగ్‌లో ఈ విషయంలో కొంత తడబడినట్లు కనిపించిన అధికార కూటమి..ఇప్పుడు ఫుల్ అలర్ట్ అయి వైసీపీ అలిగేషన్స్‌కు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఏకంగా కూటమి పార్టీల ముఖ్యనేతల సమావేశం..చంద్రబాబు, పవన్, పీవీఎన్ మాధవ్ మీడియా బ్రీఫింగ్ చూసిన తర్వాత..కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో సీరియస్ యాక్షన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోందిసిట్ రిపోర్ట్, సుప్రీంకోర్టు వ్యాఖ్యలను అస్త్రాలుగా చేసుకుని వైసీపీ దూకుడు పెంచింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలంటూ వైసీపీ చేస్తున్న డిమాండ్లు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేయాలని కూటమి రివర్స్ స్ట్రాటజీ ప్లే చేస్తోంది. కేవలం ప్రభుత్వపరంగానే కాకుండా, రాజకీయంగా కూడా గట్టి సమాధానం ఇవ్వకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయని..ఉమ్మడిగా మీడియా ముందుకు రావడం కీలక మలుపుగా మారింది. వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మూడు పార్టీల ప్రతినిధులతో కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయడం కూడా వ్యూహంలో భాగమే అంటున్నారు.గ్రౌండ్ లెవల్‌లో ప్రజలకు కల్తీ జరిగిన తీరును, గత ప్రభుత్వ హయాంలో జరిగిన టెండర్ల ప్రక్రియను వివరించాలని డిసైడ్ అయ్యారట. సిట్ చెప్పిందేంటి..వైసీపీ చేసుకుంటున్న ప్రచారమేంటన్న దానిపై కూడా ప్రజలకు నేరుగా ఎక్స్‌ప్లెయిన్ చేయడంతో పాటు, సోషల్ మీడియాలో విపక్షాలు చేస్తున్న నెగటివ్ ప్రచారాన్ని మూడు పార్టీల ఐటీ విభాగాలు సమన్వయంతో తిప్పికొట్టాలని నిర్ణయం తీసుకున్నారట.సిట్ రిపోర్ట్‌పై వైసీపీ హడావుడి చేస్తోందని, వాళ్ల ప్రచారాన్ని అదే స్థాయితో తిప్పికొట్టేందుకు వ్యూహరచన సిద్ధం చేశారట. ప్రభుత్వం వాయిస్‌గా కంటే కూటమి నేతల గళం బలంగా వినిపిస్తేనే వైసీపీని దూకుడును కంట్రోల్ చేయొచ్చని భావిస్తున్నారట. కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో అసలు నిందితులను వదలొద్దని..స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకునేలా ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నారట. ఈ అంశంలో కూటమి పార్టీల మధ్య కోఆర్డినేషన్ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నుంచి త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసి..సమన్వయంతో ముందుకెళ్లాలనే ఆలోచనకు వచ్చారట.మొదట మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్, కందుల దుర్గేశ్‌తో కమిటీ వేయాలని భావించారట. అయితే, ఈ నెల 11 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండటంతో మంత్రులు బిజీగా ఉంటారన్న ఉద్దేశంతో మూడు పార్టీల నుంచి ముగ్గురు కీలక నేతలతో కమిటీ ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారట. ఓవరాల్‌గా వైసీపీ దూకుడుకు బ్రేకులు వేసేలా..అటాక్ మోడ్‌లో వెళ్లాలనేది కూటమి పెద్దలు ఆలోచనగా చెబుతున్నారు. ఈ ఉమ్మడి పోరాటం కేవలం కల్తీ నెయ్యి అంశానికే పరిమితం కాకుండా, భవిష్యత్‌లో రాజకీయ అంశాలు, ఎన్నికల సమరం.. ఐక్య పోరాటానికి టర్నింగ్ పాయింట్‌గా మారే అవకాశం ఉంది.

ఇంకా లడ్డూ మంటలు

గత కొద్దిరోజుల నుండి సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా అని తేడా లేకుండా, ఎక్కడ చూసినా తిరుమల తిరుపతి లడ్డు మ్యాటర్ పై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. 2019 వ సంవత్సరం నుండి 2024 వ సంవత్సరం మధ్యలో భక్తులకు ఇచ్చిన లడ్డూ ప్రసాదం లో కల్తీ జరిగిందని కోర్టుకు సిట్ 300 పేజీల నివేదిక ఇచ్చింది. ఇంత స్పష్టంగా కల్తీ జరిగింది అనే విషయాన్ని సిట్ నివేదిక లో ఇస్తే, ఎక్కడ తమ వైసీపీ పార్టీ కి నష్టం కలుగుతుందో అనే భయంతో ఆ పార్టీ నాయకులూ పెద్ద ఎత్తున మేము తప్పు చేయలేదు, కల్తీ జరగలేదు, సిట్ అదే నివేదిక ఇచ్చింది, సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇద్దరూ కూడా భక్తులకు అబద్దాలు చెప్పి మోసాలు చేశారు, వాళ్ళు క్షమాపణలు చెప్పాల్సిందే అంటూ జగన్ దగ్గర నుండి పార్టీ నాయకుల వరకు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు.అయితే దీనిని కూటమి నాయకులు కూడా సమర్థవతంగా ఉన్న వాస్తవాలను జనాలకు తెలుపుతూ కల్తీ లడ్డు వ్యవహారంలో వైసీపీ నాయకులను తిప్పి కొట్టారు. ఇప్పుడు ఈ సిట్ ఇచ్చిన నివేదిక ని నేషనల్ మీడియా కవర్ చేస్తోంది. దీని మీద డిబేట్స్ పెట్టి వైసీపీ పార్టీ ని ఒక రేంజ్ లో ఏకిపారేస్తున్నారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం ఇంకా తమ వైపు తప్పు లేదనే వాదన తీసుకొస్తున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం లో టిటిడి చైర్మన్ గా పని చేసిన వై వీ సుబ్బారెడ్డి మాత్రం తిరుమల లడ్డూ తయారీ కోసం ఉపయోగించిన నెయ్యి లో కల్తీ జరిగింది అనే విషయం వాస్తవమే అని నేషనల్ మీడియా లో నోరు జారడం తో వైసీపీ పూర్తి స్థాయిలో డిఫెన్స్ మోడ్ లోకి వెళ్ళిపోయింది.అయితే పవన్ కళ్యాణ్ అభిమానులు గత వైసీపీ హయం లో లడ్డూ నాణ్యత గురించి భక్తులు సోషల్ మీడియా ద్వారా ట్వీట్స్ రూపం లో ఇచ్చిన ఫిర్యాదులను ఆధారాలతో సహా మళ్లీ బయటకు తీశారు. ఇది ఇప్పుడు సెన్సేషనల్ టాపిక్ గా మారిపోయింది. రసాయనాలు ఉపయోగించిన లడ్డూల ఆకారాలు ఎలా ఉన్నాయో ఈ క్రింది ట్వీట్ లో చూడండి. అవే లడ్డూలు కొన్ని రోజులకు పిండి పిండిగా మారిపోవడం వంటివి కూడా ఆ ఫోటోలో చూపించారు. ఇవన్నీ వై వీ సుబ్బా రెడ్డి దృష్టికి వెళ్లాయి. ల్యాబ్ లో టెస్టులు చేయగా, కల్తీ జరిగింది అంటూ రెండు రిపోర్ట్స్ కూడా వచ్చాయి. కానీ వైసీపీ ఏ మాత్రం పట్టించు కోలేదు. అవే లాదూలను కొనసాగించింది. ఈ వాస్తవాలను చూసిన తర్వాత నెటిజెన్స్ వైసీపీ ని తీవ్ర స్థాయిలో తిట్టడం మొదలు పెట్టారు.

# మాటల్లేవా....

గుంటూరు, ఫిబ్రవరి 9, తెలుగు సినిమా ఇండస్ట్రీలో పవన్ కళ్యాణ్ కి చాలా మంచి క్రేజ్ అయితే ఉంది. ఆయన నుంచి వచ్చిన ప్రతి సినిమాలో ఏదో ఒక వైవిధ్యమైతే ఉంటుంది. ప్రతి ప్రేక్షకుడిని థియేటర్ కి రప్పించడం ఆయన కీలకపాత్ర వహిస్తూ ఉంటాడు?అలాంటి పవన్ కళ్యాణ్ నుంచి వచ్చే ప్రతి సినిమా ప్రేక్షకులను మెప్పిస్తుంది. తన అభిమానులు సైతం అతని సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. గత సంవత్సరం ఓజీ సినిమాతో సూపర్ సక్సెస్ ని సాధించిన ఆయన ఈ సంవత్సరం 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు? ఈ సినిమా ఎలా ఉండబోతుంది అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ అటు పాలిటిక్స్ లో బిజీగా ఉంటూనే సినిమాలను చేస్తూనే తన అభిమానులను అలరించే ప్రయత్నం చేస్తున్నాడు?ఇక ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఇండస్ట్రీలో ఉన్న కొంతమంది నటులతో మాట్లాడటం లేదనే వార్తలు వైరలవుతున్నాయి. బేసిగ్గా పవన్ కళ్యాణ్ ఎవరితో గొడవ పెట్టుకోడు. ప్రొఫెషన్ పరంగా మాత్రం ఆయన ఎవరి పని వాళ్ళు చేసుకుంటే బాగుంటుందనే ఆలోచనలో ఉంటాడు.ఇలాంటి నటుడు తన క్లోజ్ ఫ్రెండ్ అయిన అలీ వైసీపీ పార్టీలోకి వెళ్లి పవన్ కళ్యాణ్ దూషిస్తూ కొన్ని మాటలు మాట్లాడడంతో ప్రస్తుతం ఇప్పటికీ అతనితో పవన్ కళ్యాణ్ మాట్లాడడం లేదట. ఒకవేళ అలీ కనక పవన్ కళ్యాణ్ తోనే ఉండుంటే ఇప్పుడు అలీ చాలా మంచి పొజిషన్లో ఉండేవాడు. పాలిటిక్స్ లో కూడా తను రాణించే అవకాశమైతే ఉండేది.కానీ అలా కాకుండా వైసీపీ పార్టీ లోకి వెళ్లి తప్పు పని చేశారని చాలామంది అతన్ని విమర్శిస్తున్నారు. ఇక ఏది ఏమైనా కూడా పవన్ కళ్యాణ్ కి అత్యంత ఆత్మీయుడైన అలీ వేరే పార్టీలో చేరడాన్ని పవన్ కళ్యాణ్ జీర్ణించుకోలేకపోయాడు. అందుకే ప్రస్తుతం పవన్ కళ్యాణ్ అలీతో మాట్లాడడం లేదనే వార్తలు కూడా వస్తున్నాయి?

# టూ టైర్ సిటీస్ లో రియల్

హైదరాబాద్, ఫిబ్రవరి 9, తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన టైర్-2 నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగం అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వరంగల్, కరీంనగర్, తిరుపతి వంటి నగరాల్లో ఓపెన్ ప్లాట్ల వ్యాపారం గత ఏడాదితో పోలిస్తే ఏకంగా 15 శాతం వృద్ధిని నమోదు చేసింది. హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో ధరలు సామాన్యులకు అందుబాటులో లేకపోవడం, ఐటీ , పారిశ్రామిక రంగాలు ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తుండటంతో పెట్టుబడిదారులు ఇప్పుడు ఈ ప్రాంతాల వైపు మొగ్గు చూపుతున్నారు.ముఖ్యంగా మధ్యతరగతి వర్గాల వారు భవిష్యత్తు అవసరాల కోసం ఈ నగరాల శివార్లలో ప్లాట్లు కొనడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా ఎదుగుతున్న వరంగల్‌లో రియల్ ఎస్టేట్ బూమ్ కనిపిస్తోంది. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ,వరంగల్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణ వార్తలు ఇక్కడి భూముల ధరలకు రెక్కలు తెచ్చాయి. కరీంనగర్‌లో ఐటీ టవర్లు, పర్యాటక రంగ అభివృద్ధి వల్ల పట్టణ సరిహద్దులు వేగంగా విస్తరిస్తున్నాయి. గతంలో కేవలం వ్యవసాయ భూములుగా ఉన్న ప్రాంతాలు నేడు డీటీసీపీ అనుమతి పొందిన లేఅవుట్లుగా మారుతున్నాయి. ఇక్కడ గత ఏడాదితో పోలిస్తే ప్లాట్ల అమ్మకాల్లో సుమారు 14 నుంచి 16 శాతం వరకు ధరల పెరుగుదల కనిపించడం గమనార్హం.ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో కూడా ఇదే విధమైన ట్రెండ్ కొనసాగుతోంది. ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రం కావడంతో పాటు, అక్కడ ఏర్పాటవుతున్న కొత్త టౌన్‌షిప్‌లు ,పారిశ్రామిక కారిడార్లు రియల్ ఎస్టేట్ వృద్ధికి ప్రధాన కారణమయ్యాయి. తిరుపతి-మదనపల్లి , తిరుపతి-చెన్నై హైవేల వెంట వెలుస్తున్న ఓపెన్ ప్లాట్ వెంచర్లకు డిమాండ్ భారీగా పెరిగింది.ఈ నగరాల్లో 15 శాతం వృద్ధి నమోదు కావడానికి మెరుగైన కనెక్టివిటీ ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. కొత్తగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్లు, అండర్ పాస్లు ,మెరుగైన డ్రైనేజీ వ్యవస్థలు పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని పెంచాయి. అపార్ట్‌మెంట్ల కంటే ఓపెన్ ప్లాట్లపై పెట్టుబడి పెడితే తక్కువ కాలంలోనే ఎక్కువ లాభం వస్తుందని భావించడం కూడా ఈ రంగం పుంజుకోవడానికి కారణం.

# భారత్, అమెరికా ట్రేడ్ డీల్...
# తగ్గనున్న ఆహార పదార్ధాలు...

హైదరాబాద్, ఫిబ్రవరి 9, భారత్-అమెరికా మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందం జరిగినట్లు రెండు దేశాలు ప్రకటనలు విడుదల చేశాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు అమెరికా నుంచి భారత్‌లోకి దిగుమతి అయ్యే ఆహార పదార్థాల ధరలు దిగిరానున్నాయి. అయితే భారత రైతులకు ఎలాంటి నష్టం లేకుండా.. కొన్ని వస్తువులపై మాత్రమే సుంకాలను ఈ ఒప్పందంలో భాగంగా తగ్గించారు.

ఈ క్రమంలోనే ఇప్పుడు ఏ ఏ ఆహార వస్తువుల ధరలు తగ్గుతాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.భారత్‌పై సుంకాల మోత మోగించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇటీవలె 50 శాతం నుంచి సుంకాలు 18 శాతానికి తగ్గించినట్లు వెల్లడించారు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. ఇటీవల భారత్-అమెరికా మధ్య కుదిరిన కొత్త తాత్కాలిక వాణిజ్య ఒప్పందం కారణంగా అమెరికా నుంచి భారత్‌లోకి దిగుమతి అయ్యే పలు రకాల ఆహార పదార్థాల ధరలు తగ్గి.. ఊరట కలగనుంది. అయితే దేశ ప్రధాన వ్యవసాయ రంగానికి ఎలాంటి నష్టం కలగకుండా.. కొన్ని వస్తువులపై మాత్రమే సుంకాలను తగ్గించి.. ధరలు దిగివచ్చేలా ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. అమెరికా సుంకాలు తగ్గించినందుకు బదులుగా.. అమెరికా నుంచి భారత్‌కు వచ్చే కొన్ని ఆహార, పారిశ్రామిక ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను తగ్గించడం లేదా తొలగించడం చేయాల్సి ఉంటుంది.ఏ ఏ ఆహార పదార్థాల ధరలు తగ్గుతాయి?

డ్రై ఫ్రూట్స్

అమెరికా నుంచి భారత్‌లోకి దిగుమతి అయ్యే బాదం, పిస్తా, వాల్‌నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్ ధరలు దిగి రానున్నాయి.

పండ్లు

యాపిల్స్, తాజా పండ్లు, ప్రాసెస్ చేసిన పండ్లపై దిగుమతి సుంకాలు తగ్గనున్నాయి. అయితే భారతదేశ రైతులను కాపాడేందుకు వీటిపై కనీస దిగుమతి ధర రూల్ మాత్రం కొనసాగుతుంది.

సోయాబీన్ ఆయిల్

భారత్‌లో వంట నూనెల అవసరాలు చాలా ఎక్కువగా ఉన్నందున.. అమెరికా నుంచి వచ్చే సోయాబీన్ ఆయిల్‌పై భారత్ సుంకాలను తగ్గించింది.

పశువుల దాణా

పశువులు, కోళ్ల మేతలో వాడే ప్రోటీన్ పదార్థాలు, ఎర్ర జొన్నలపై దిగుమతి సుంకాలు తగ్గుతాయి. దీనివల్ల దాణా తయారీ ఖర్చు తగ్గి.. పరోక్షంగా దానిపై ఆధారపడే పలు రంగాలకు భారీ ఊహట కలగనుంది.

వైన్, స్పిరిట్స్

అమెరికన్ వైన్, ఇతర స్పిరిట్‌ల ధరలు కూడా తగ్గనున్నాయి. కనీస దిగుమతి ధర కొనసాగుతున్నప్పటికీ.. భారత మార్కెట్లో ఇలాంటి డ్రింక్స్ ధరలు తగ్గే అవకాశాలు ఉన్నాయి.

కొన్ని వస్తువులపై పాత సుంకాలే

అయితే భారతదేశంలో ఎక్కువ శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై సుంకాలు తగ్గించడం, పూర్తిగా తొలగించడం వల్ల మన దేశ రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అనేక భయాందోళనలు వ్యక్తం అయిన సంగతి తెలిసిందే.

దీంతో మోదీ సర్కార్ అలర్ట్ అయింది. అత్యంత సున్నితమైన వ్యవసాయ రంగాలపై ఎలాంటి ఎఫెక్ట్ పడకుండా చూసేందుకు ఆయా ఉత్పత్తులపై పాత సుంకాలే కొనసాగుతాయని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పింది.

ప్రధాన ధాన్యాలు

గోధుమలు, వరి, మొక్కజొన్న, చిరుధాన్యాలైన జొన్న, సజ్జ, రాగి, కొర్రలు, బార్లీ, ఓట్స్ వంటి ఉత్పత్తులు ఈ వాణిజ్య ఒప్పందం నుంచి మినహాయించారు. దీనివల్ల వీటికి పాత సుంకాలే అమలు కానున్నాయి.

పాల ఉత్పత్తులు

పాలు, వెన్న, నెయ్యి, పెరుగు, వెన్న నూనె వంటి ఉత్పత్తులపై పూర్తి రక్షణ కల్పించారు.

మాంసం, కూరగాయలు

చికెన్, ఇతర మాంసాలు, బంగాళాదుంపలు, బఠానీలు, చిక్కుళ్లు, పుట్టగొడుగులు వంటి వాటిపై పాత సుంకాలే అమలు కానున్నాయి.

మరోవైపు.. తాజాగా కుదిరిన ట్రేడ్ డీల్‌లో భాగంగా అమెరికా కూడా కొన్ని భారతీయ ఉత్పత్తులపై సుంకాలను 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గించింది. ఇందులో టెక్స్‌టైల్స్, లెదర్, ఫార్మాస్యూటికల్స్, విమాన విడిభాగాలు మొదలైనవి ఉన్నాయి. వీటివల్ల భారతీయ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) భారీగా లబ్ధి చేకూరుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

# ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ ప్రమాదం..
# అన్నీ అనుమానాలే

హైదరాబాద్, ఫిబ్రవరి 9, హైదరాబాద్‌లోని స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ లో జరిగిన అగ్నిప్రమాదం సంచలనంగా మారింది. ఈ ప్రమాదంలో ముఖ్యంగా కంప్యూటర్ ల్యాబ్ విభాగం పూర్తిగా దగ్ధమవ్వడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర రాజకీయాలను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్, గతంలో ప్రకంపనలు సృష్టించిన ఓటుకు నోటు కేసులకు సంబంధించిన అత్యంత కీలకమైన డిజిటల్ సాక్ష్యాలు, ఆడియో రికార్డింగ్‌లు ఈ ల్యాబ్‌లోనే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ కీలక సాక్ష్యాలన్నీ కాలిపోయాయన్న ప్రచారం జరుగుతోంది.పోలీసులు ధృవీకరించడం లేదు కానీ.. కీలక కేసుల సాక్ష్యాలు కాలిపోయాయని చెబుతున్నారు. ముఖ్యంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో స్వాధీనం చేసుకున్న హార్డ్ డిస్క్‌లు, నిందితుల నుంచి సేకరించిన ఎలక్ట్రానిక్ పరికరాల విశ్లేషణ ప్రక్రియ ప్రస్తుతం ఈ ల్యాబ్‌లోనే కొనసాగుతోంది. అలాగే, ఓటుకు నోటు కేసులో కీలకమైన వాయిస్ శాంపిల్స్ నివేదికలు కూడా ఇక్కడే భద్రపరిచినట్లు సమాచారం. అకస్మాత్తుగా కంప్యూటర్ ల్యాబ్‌లోనే మంటలు చెలరేగడం, ఇతర విభాగాల కంటే డేటా సెంటర్ ఉన్న ప్రాంతంలోనే నష్టం ఎక్కువగా జరగడంతో.. సాక్ష్యాలను రూపుమాపడానికి ఎవరైనా కావాలనే ఈ ప్రమాదానికి పాల్పడ్డారా? అనే కుట్ర కోణం పై పోలీసులు లోతుగా విచారిస్తున్నారుసాక్ష్యాలు బుగ్గిపాలు కావడం వల్ల ఈ ప్రతిష్టాత్మక కేసుల విచారణ గందరగోళంలో పడే అవకాశం ఉంది. డిజిటల్ డేటాకు బ్యాకప్ లేకపోతే, నేరస్తులను కోర్టులో బోనులో నిలబెట్టడానికి అవసరమైన శాస్త్రీయ ఆధారాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. క్లూస్ టీమ్ ,ఐటీ నిపుణులు కాలిపోయిన హార్డ్ డిస్క్‌ల నుంచి కనీసం కొంత సమాచారాన్నైనా రికవరీ చేయగలమా అనే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.

# నక్సలిజంపై కేంద్ర హోంమంత్రి అమిత్షా కీలక సమావేశం




రాయ్ పూర్ నక్సలిజంపై కేంద్ర హోంమంత్రి అమిత్షా కీలక సమావేశం నిర్వహించారు. మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఈ ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఛత్తీస్గఢ్లోని రాయ్పుర్లో జరిగిన ఈ సమావేశంలో, నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల పురోగతిని అమిత్షా సమీక్షించారు.

# భారత్ తో మ్యాచ్ పై పాక్ యూ టర్న్..

లాహోర్, ఫిబ్రవరి9, ఫిబ్రవరి 15న భారత్‌తో జరిగే మ్యాచ్‌ను బహిష్కరించాలని పాకిస్థాన్ ఇప్పటికే నిర్ణయించుకుంది. దీంతో ఈ నిర్ణయం ప్రస్తుతం 2026 టీ20 వరల్డ్‌కప్ మొదలయ్యాక మరోసారి ఉత్కంఠభరితంగా మారింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) అధ్యక్షుడు అమినుల్ ఇస్లాం బుల్బుల్ కీలక సమావేశం కోసం లాహోర్‌కు వెళ్లాడు. బీసీబీ ? పీసీబీ మధ్య జరగనున్న సమావేశానికి ఇద్దరు ఐసీసీ అధికారులు కూడా లాహోర్‌కు వెళ్తున్నారు.భద్రతా కారణాలు చూపిస్తూ, గ్రూప్ దశ మ్యాచ్‌ల కోసం భారతదేశానికి తమ జాతీయ జట్టును పంపేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ మద్దతుతో) నిరాకరించింది. టోర్నమెంట్ సహ-ఆతిథ్య దేశమైన శ్రీలంకకు తమ మ్యాచ్‌లను మార్చాలని బీసీబీ అధికారికంగా ఐసీసీని కోరింది.అయితే, స్వతంత్ర భద్రతా సమీక్షలో ఎలాంటి ప్రత్యేక ముప్పు లేదని తేలడంతో, అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఆ ప్రతిపాదనను తిరస్కరించింది. జనవరి చివర్లో పాల్గొనాల్సిన గడువు మిస్ కావడంతో, ఐసీసీ బంగ్లాదేశ్‌ను ఈ ద్వైవార్షిక టోర్నమెంట్ నుంచి తప్పించి, గ్రూప్?సీలో స్కాట్లాండ్‌ను చేర్చింది.

పాకిస్థాన్ జోక్యంతో వివాదం..

పాకిస్థాన్ ప్రభుత్వం, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) బంగ్లాదేశ్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించాయి. ఫిబ్రవరి 15న కొలంబోలో భారత్‌తో జరగాల్సిన కీలక మ్యాచ్‌ను బహిష్కరించాలని జాతీయ జట్టుకు ఆదేశించినట్లు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ధృవీకరించిన సంగతి తెలిసిందే.బంగ్లాదేశ్‌ను టోర్నమెంట్ నుంచి తప్పించడం "అన్యాయం", "రాజకీయ ప్రేరేపిత నిర్ణయం" అని పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నక్వీ విమర్శించారు.

భద్రతపై అనుమానాలు ఉన్న చోట ఆడమని ఏ క్రికెట్ బోర్డుపై ఒత్తిడి తేవడం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు.బుల్బుల్ ? నక్వీ సమావేశం ప్రస్తుత గొడవకు ఫుల్ స్టాప్ పెట్టడమే లక్ష్యంగా జరగనుంది. ఆ తర్వాత ఇరు దేశాల బోర్డులు కలిసి ఐసీసీ అధికారులతో సమావేశమై ఏకాభిప్రాయంతో తమ వాదనను వినిపించనున్నట్లు తెలుస్తోంది.క్రికెట్ ప్రపంచం మొత్తం ఈ పరిణామాలను ఆసక్తిగా గమనిస్తోంది. టోర్నమెంట్‌లో అత్యంత భారీ వాణిజ్య విలువ కలిగిన భారత్ ? పాకిస్థాన్ మ్యాచ్‌కు కేవలం వారం రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో, టోర్నమెంట్ ప్రతిష్టకు భంగం కలగకుండా అన్ని పక్షాలను సంతృప్తిపరిచే పరిష్కారం కనుగొనాల్సిన ఒత్తిడి ఐసీసీపై భారీగా ఉంది.భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించే ప్రణాళికను కొనసాగిస్తే తీవ్ర శిక్షలు తప్పవని ఐసీసీ ఇప్పటికే పీసీబీని హెచ్చరించింది. భారీ ఆర్థిక జరిమానాలు, పాయింట్ల కోల్పోవడం నుంచి భవిష్యత్తు అంతర్జాతీయ టోర్నమెంట్‌ల ఆతిథ్య హక్కులు కోల్పోవడం వరకు, అవసరమైతే బోర్డు సభ్యత్వాన్ని కూడా నిలిపివేసే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేసింది.

వైఖరి మార్పుపై ఐసీసీ ఆశలు..

ఐసీసీ సీఈఓ సంజోగ్ గుప్తా కూడా కొలంబోకు వెళ్లి శ్రీలంక క్రికెట్ బోర్డు అధ్యక్షుడు షమ్మీ సిల్వాను కలిశారు. షమ్మీ సిల్వానే భారత్‌తో వరల్డ్‌కప్ మ్యాచ్ ఆడాలని పీసీబీ ఛైర్మన్ నక్వీకి ఈమెయిల్ పంపినట్లు సమాచారం.'ఫోర్స్ మేజ్యూర్' నిబంధనను ఆధారంగా చూపిస్తూ భారత్‌తో టీ20 వరల్డ్‌కప్ మ్యాచ్ ఆడకపోవడానికి పాకిస్థాన్ ప్రయత్నించడంపై ఐసీసీ ఇప్పటికే వివరణ కోరింది. ప్రభుత్వంపై బాధ్యత నెట్టివేసి పీసీబీ ఈ పరిస్థితి నుంచి తప్పించుకోవాలని ప్రయత్నించిందని ఐసీసీ అసంతృప్తి వ్యక్తం చేసింది.

అయితే, తాజా సమాచారం ప్రకారం పీసీబీ చర్చల కోసం ఐసీసీని సంప్రదించడంతో కొంత ఆశ కనిపిస్తోంది. చివరకు ఆ 'మార్కీ క్లాష్' (భారత్ ? పాకిస్థాన్ మ్యాచ్) జరుగుతుందని ఒక ఐసీసీ డైరెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మున్సిపల్స్ కు అంతా సిద్ధం
# ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో సెలవు

హైదరాబాద్, ఫిబ్రవరి 9, రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా, పోలింగ్ జరిగే రోజైన ఫిబ్రవరి 11న ఓటర్లు తమ ఓటు హక్కును ఎటువంటి ఆటంకం లేకుండా వినియోగించుకోవడానికి వీలుగా ఆయా ప్రాంతాల్లో స్థానిక సెలవు ప్రకటించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది.పోలింగ్ జరిగే మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, సహకార సంఘాలు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలకు సెలవు వర్తిస్తుంది.విద్యాసంస్థల మూసివేత: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలకు ఆ రోజున సెలవు ప్రకటించాలని ఎస్ఈసీ స్పష్టం చేసింది. చాలా విద్యాసంస్థలను పోలింగ్ కేంద్రాలుగా వినియోగిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ప్రైవేట్ కంపెనీలకు సూచన: సాఫ్ట్‌వేర్ సంస్థలు, షాపింగ్ మాల్స్, ఇతర ప్రైవేట్ పరిశ్రమలలో పనిచేసే సిబ్బందికి కూడా ఓటు వేయడానికి వెసులుబాటు కల్పించాలని, అవసరమైతే వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఎన్నికల సంఘం సూచించింది.కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యతలు: ప్రతి జిల్లాలో సెలవు ప్రకటన అమలును జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఓటర్లు తమ ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చేలా అవగాహన కల్పించాలని ఎస్ఈసీ ఆదేశించింది.నిబంధనల ఉల్లంఘన: సెలవు ప్రకటించకుండా సిబ్బందిని విధులకు హాజరుకావాలని ఒత్తిడి చేసే సంస్థలపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.పోలింగ్ శాతం పెంచడం, ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి పౌరుడిని భాగస్వామిని చేయడమే లక్ష్యంగా ఈ సెలవును ప్రకటించారు.

రేవంత్ రాజ్యం..

మున్సిపల్ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయం రేవంత్ రెడ్డి సెట్ చేసిన అజెండా చుట్టూనే తిరుగుతోంది. పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, దానినే అస్త్రంగా చేసుకుని అధికార పక్షానికి బుద్ధి చెబుతామని బీఆర్ఎస్ మొదట్లో ప్రకటనలు చేసిందిది. కానీ, క్షేత్రస్థాయిలోకి వెళ్లేసరికి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన కొద్ది రోజుల్లోనే ఎన్నికల వాతావరణాన్ని తన నియంత్రణలోకి తీసుకున్నారు. ఆయన ఎంచుకున్న అజెండాలో ఎక్కడా పట్టణ సమస్యలు గానీ, అభివృద్ధి గానీ ప్రధానంగా లేవు. పూర్తిగా రాజకీయ విమర్శలే అస్త్రాలుగా మారి ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నారు.రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను కేవలం మున్సిపాలిటీల గెలుపు కోణంలో చూడకుండా, తన రాజకీయ ప్రత్యర్థులైన కేసీఆర్, మోదీల విశ్వసనీయతను దెబ్బతీసే రిఫరెండంగా మార్చేశారు. కేసీఆర్ జాతిపిత కాదు , ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు నిందితులు ఎవరు , బీజేపీ-బీఆర్ఎస్ మధ్య ఉన్నది పెవికాల్ బంధం అంటూ ఆయన సంధిస్తున్న ప్రశ్నలు ప్రజల్లో చర్చకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా కేసీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదంటూ బీజేపీని నిలదీయడం ద్వారా.. ఆ రెండు పార్టీల మధ్య రహస్య అవగాహన ఉందనే అభిప్రాయాన్ని బలంగా కల్పించడంలో రేవంత్ సఫలమయ్యారు.ముఖ్యమంత్రి ఇంత వేగంగా రాజకీయ ట్రాక్ మారుస్తారని బీఆర్ఎస్, బీజేపీ ఊహించలేకపోయాయి. కేటీఆర్ తన పార్టీ శ్రేణులకు స్థానిక సమస్యలపై పోరాడాలని లేఖలు రాస్తున్నప్పటికీ, రేవంత్ విసిరిన ట్రాప్‌లో చిక్కుకుని ప్రతిపక్షాలు కూడా అవే అంశాలపై కౌంటర్లు ఇవ్వడానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఫలితంగా, పట్టణాల్లో ఉండాల్సిన రోడ్లు, డ్రైనేజీలు, హైడ్రా వంటి అంశాల కంటే కేసీఆర్ అరెస్ట్, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలే ఎన్నికల ప్రధాన అజెండాగా మారిపోయాయి. రేవంత్ సెట్ చేసిన ఈ ఎజెండాలో ప్రతిపక్షాలు ఆయనను అందుకోలేక ఆయాసపడుతున్నాయి.ఒకవేళ ఇదే పద్ధతిలో ఎన్నికల ప్రచారం ముగిసి, పోలింగ్ జరిగితే రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యం ముందు రెండు ప్రధాన ప్రతిపక్షాలు తేలిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. స్థానిక సమస్యల కంటే రాష్ట్ర స్థాయి రాజకీయాల ప్రభావమే ఓటరుపై ఎక్కువగా పడుతోంది. ప్రభుత్వ వ్యతిరేకతను ఓట్ల రూపంలోకి మలచుకోవడంలో విపక్షాలు విఫలమవుతుండగా, రేవంత్ మాత్రం ప్రత్యర్థుల మధ్య ఉన్న పొత్తులను, అవినీతి ఆరోపణలను ఎండగట్టడం ద్వారా తన ఇమేజ్‌ను మరింత పెంచుకుంటున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీల్లో ఊహించని మెజారిటీని ఇచ్చే అవకాశం ఉంది. అభివృద్ధి మంత్రం కంటే ప్రత్యర్థుల బలహీనతలను ఎత్తిచూపడం ద్వారా ఎన్నికల్లో గెలవచ్చనే తన పాత ఫార్ములాను రేవంత్ ఇక్కడ కూడా సమర్థవంతంగా అమలు చేస్తున్నారు.

# కరీంనగర్ లో కాషాయ ప్రభంజనం

**బీజేపీని ఓడించేందుకు ఎంఐఎంతో కాంగ్రెస్ రూ.100 కోట్ల డీల్**

**పెద్ద ఎత్తున ఓట్లను కొని గెలవాలని కుట్ర చేస్తున్నయ్**

**కరీంనగర్ లో 'విజయ సంకల్ప ర్యాలీ"లో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**

50 వేల మందితో కాషాయ కార్యకర్తలతో కదం తొక్కిన 'విజయ సంకల్ప ర్యాలీ"జన సంద్రమైన కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ లో కబడ్డీ ఆట మొదలైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇండియా పేరుతో బీజేపీ, పాకిస్తాన్ పేరుతో కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కలిసి కబడ్డీ ఆటను ప్రారంభించాయన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి 50 సీట్లు ఖాయమని తేలడంతో కబడ్డీ కప్ బీజేపీ గెలుచుకోవడం తథ్యమని తేలడంతో కాంగ్రెస్, ఎంఐఎం మధ్య రూ.100 కోట్ల డీల్ (మ్యాచ్ ఫిక్సింగ్) కుదిరిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ డబ్బుతో ఓట్లను కొనుగోలు చేసి బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ లోని మీడియా, సోషల్ మీడియాసహా యువకులంతా కుల, మతాలకు అతీతంగా ఒక్కటై కాంగ్రెస్, ఎంఐఎం చేస్తున్న కుట్రలను వివరించి బీజేపీని బంపర్ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈరోజు సాయంత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో భారీ ఎత్తున "విజయ సంకల్ప ర్యాలీ" నిర్వహించారు. బీజేపీ తెలంగాణ ఇంఛార్జీ, మహారాష్ట్ర ఐటీ మంత్రి ఆశీష్ షెల్లార్, మాజీ ఎంపీ, సినీ నటి నవనీత్ కౌర్ ముఖ్య ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

కరీంనగర్ కలెక్టరేట్ రెవిన్యూ గార్డెన్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో కనీవినీ ఎరగని రీతిలో వేలాది మంది కాషాయ పగిడీలు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో అత్యధికంగా మహిళలు పాల్గొనడం, ర్యాలీలో ఆద్యంతం వారు ఉత్సాహంగా నడుస్తూ జై బీజేపీ, జై మోదీ, జైజై బండి సంజయ్ అంటూ చేసిన నినాదాలతో కరీంనగర్ కాషాయ సంద్రమైంది. కరీంనగర్ రెవిన్యూ గార్డెన్ నుండి ప్రతిమ మల్టిప్లెక్స్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, వెంకటేశ్వర టెంపుల్, అమరవీరుల స్థూపం, పోస్టాఫీస్ మీదుగా టవర్ సర్కిల్ దాకా నిర్వహించిన ఈ ర్యాలీ ఒక ప్రభంజనంగా మారింది. అనంతరం టవర్ సర్కిల్ వద్ద కాషాయ ప్రభంజనాన్ని ఉద్దేశించి బండి సంజయ్, నవనీత్ కౌర్ ప్రసంగించారు. బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు....అభివృద్ధి నినాదంతో మేం ప్రజల వద్దకు పోతే కరీంనగర్ ఎన్నికలకు వెళితే ఏం జరుగుతోందో... ఏ విధంగా కాషాయ సంద్రమైందో చూస్తున్నారు కదా... కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీ 50 సీట్లు గెలిచి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోబోతోందని సర్వేలన్నీ తేల్చడంతో కాంగ్రెస్, ఎంఐఎం నేతల వెన్నులో వణుకు మొదలైంది.అందుకే ఒవైసీ నిన్న రాత్రి కరీంనగర్ కు వచ్చి ఎంఐఎం గేర్ మారుస్తుందని మాట్లాడుతున్నడు.అరే ఒవైసీ.. కరీంనగర్ లో ఆల్రెడీ కబడ్డీ ఆట మొదలెట్టినం బేటా.. మా కరినగర ప్రజలంతా... బీజేపీ .. బీజేపి అనే కూత కూస్తున్నారు. బైరి కొస్తున్నారు. ఆ కూత పాత బస్తీదాక వినపడే సరికి భయపడి నువ్వు కరీంనగర్ కి ఉరికొచ్చినవ్ బిడ్డా.. నీకు నీ చెయ్యి పట్టుకుని నడిపిస్తున్న కాంగ్రెస్. . పార్టీకి, కరీంనగర్ లో బండి సంజయ్ కార్పొరేషన్ లో ఆడుతున్న కబడ్డీ ఆట గుర్తొచ్చి.. ఒకరి వెనుక ఇంకొకరు ఇక్కడికి ఉరికొచ్చింద్రు.. కదా..! కరీంనగర్లో బీజేపి ఆడుతున్న కబడ్డీ ఆటకు నీ చోటా బాయి రేవంత్ రెడ్డి ఈడకు రాలేక చొప్పదండి నుండే పారిపోయి నిన్ను పంపిండా?ఈ కబడ్డీ ఆటలో ఇండియా టీం పక్షాన బీజేపీ ఆడుతుంటే... పాకిస్తాన్ టీం పక్షాన కాంగ్రెస్, ఎంఐఎం కలిసి అడుతున్నయ్. బీజేపీ టీంను ఓడించేందుకు నిన్న రాత్రి కాంగ్రెస్, ఎంఐఎం నేతలు రహస్యంగా సమావేశమై రూ.100 కోట్ల (డీల్) మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నరు. రూ.100 కోట్లు ఖర్చు పెట్టి అయినా సరే ఓట్లు కొనుగోలు చేసి బీజేపీని ఓడించాలని కుట్రకు ప్లాన్ చేశారు. వాళ్లు ఎన్ని కుట్రలు చేసిన ఈనెల 11న జరిగే ఫైనల్ లో బీజేపీ టీం కబడ్డీ కప్ గెలుచుకోవడం తథ్యం. బండి సంజయ్ కు, బిజెపి వాళ్లు వాళ్ల భార్యల కంటే నన్నే ఎక్కువ ఇష్టపడతారని ఒవైసీ మాట్లాడుతున్నడు. అరే ఓవైసీ... నీకు తెలుసా? బీజేపీ నేతలకు కుటుంబం కంటే.. దేశం, ధర్మమే ముఖ్యం.. దుష్ట శిక్షణ కోసం కొన్నిసార్లు ఇంటిని కూడా మర్చిపోతం. రామాయణం లో రాముడికి ఎప్పుడు రావణుడే గుర్తొచ్చాడు కదా.. మహాభారతం లో పాండవులకు కౌరవులే గుర్తొచ్చారు కదా. ఈ బండి సంజయ్ కు కూడా ఒవైసీనే గుర్తుకొస్తున్నడు. రామాయణం, మహాభారతంలో రావణుడు, కౌరవులకు ఏం గతి పట్టిందో ఎంఐఎంకు కూడా అదే గతి పట్టించేదాకా విశ్రమించే ప్రసక్తే లేదు.నా కరీంనగర్ ప్రజలారా... ఈ కరీంనగర్ కు రక్షణ కవచంగా నేనుంటా. మీ జెండాలను పక్కన పెట్టండి. అందరూ ఒక్కటై ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండి. ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళల జీవితాల్లో వెలుగు నింపుతోంది మోదీ ప్రభుత్వం. ముస్లిం మహిళలు సైతం ఎంఐఎంను ఛీ కొట్టి బీజేపీవైపు నడుస్తుంటే... ఓర్వలేక ఎంఐఎం నేతలు కాంగ్రెస్ తో కలిసి బీజేపీని



దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నాయి. కరీంనగర్ కార్పొరేషన్, టవర్ సర్కిల్ మీద పొరపాటున మజ్లిస్ పచ్చ జెండా ఉంటే ఎట్లుంటదో ఆలోచించండి. అదే సమయంలో ఈ కార్పొరేషన్, టవర్ సర్కిల్ పై కాషాయ జెండా రెపరెపలాడుతుంటే ఎంతటి కనువిందు చేస్తుందో ఆలోచించాలని కోరుతున్నా.మున్సిపల్ ఎన్నికలకు ఇంకా ఉన్నది రెండ్రోజులే. మీడియా, సోషల్ మీడియా కార్యకర్తలతోపాటు యువకులంతా ఈ రెండ్రోజుల సమయం మాకు ఇవ్వండి. రాజకీయాలకు అతీతంగా బీజేపీని గెలిపించండి. ఈ కరీంనగర్ కు రక్షణ కవచంగా నేను ఉంటా. వాడవాడలా, బూత్ బూత్ లో తిరిగి ప్రతి ఒక్కరినీ కలిసి కాంగ్రెస్, ఎంఐఎం కుట్రలను, మతం పేరుతో మారణ హోమం సృష్టించడానికి జరుగుతున్న కుట్రలను వివరించండి. బీజేపీని గెలిపించండి.కరీంనగర్ లో కాంగ్రెస్, ఎంఐఎం కలిసి వచ్చినా, కుట్రలు చేసినా ఒక్క సీటు కూడా గెలవలేకపోయిందని నిరూపించండి. నరేంద్రమోదీ ఎదుట గల్లా ఎగరేసి చెప్పుకునే అవకాశం ఇవ్వండి. కులాలు, వర్గాలు, వర్ణాల, డివిజన్ల పేరుతో విడిపోతే పచ్చ పార్టీ గెలిస్తే కరీంనగర్ పరిస్థితి ఎట్లుంటదో ఒక్కసారి ఆలోచించండి. ఈ నెల 11 న జరిగే పోలింగ్ నాడు దేశాన్ని, ధర్మాన్ని, మన హిందూ సమాజాన్ని గుర్తు చేసుకుని కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని కోరుతున్నా..

## ఇక ఇవాల్టి నుంచి గ్రేటర్ 3 కార్పొరేషన్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 9, 300 డివిజన్లతో దేశంలోనే అతి పెద్ద మహానగరంగా విస్తరించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్?(జీహెచ్ఎంసీ)ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 10వ తేదీన మూడు కార్పొరేషన్లుగా విభజించనుంది. ఈ నేపథ్యంలోనే ఆయా కార్పొరేషన్లు ఏ విధంగా ఏర్పాటు కానున్నాయి? వాటి పేర్లు ఏంటి? ఎంత జనాభాతో ఏర్పాటు కాబోతున్నాయనే ప్రశ్నలు హైదరాబాద్? నగరవాసుల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ప్రస్తుత కార్పొరేటర్ల పదవీకాలం పూర్తవనుండటంతో తర్వాత నగర పాలన ఏ విధంగా ఉండనుందనేటువంటి చర్చ ప్రస్తుతం జరుగుతోంది.17 ఏళ్ల తర్వాత ప్రత్యేక అధికారి పాలన : భాగ్యనగరంలో? 17 ఏళ్ల తర్వాత స్పెషల్ ఆఫీసర్ పాలన రాబోతుంది. పాలకమండలి లేనప్పుడు మేయర్‌కు సమాన హోదాలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారులను నియమించి పరిపాలనను నిర్వర్తిస్తుంది. చివరి సారిగా 2008 సెప్టెంబరు 4వ తేదీ నుంచి 2009 డిసెంబరు 4వ తేదీ వరకు ఎస్.పి.సింగ్ కమిషనర్, ప్రత్యేక అధికారి హోదాలో జీహెచ్ఎంసీ పరిపాలన బాధ్యతలను చేపట్టారు. ఆయనకు ముందు అంటే 12 మున్సిపాలిటీలను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసినప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మొట్టమొదటి కమిషనర్, స్పెషల్ ఆఫీసర్?గా సి.వి.ఎస్.కె.శర్మ నియామకం అయ్యారు. ఆయన 2007 ఏప్రిల్ 16వ తేదీ నుంచి 2008 సెప్టెంబరు 4వ తేదీ వరకు పని చేశారు.పాత జీహెచ్ఎంసీలో రమారమి కోటి మంది జనాభా ఉండేది. ప్రస్తుత జీహెచ్ఎంసీ పరిధిలో 1.34కోట్ల మంది జనాభా ఉంది. అప్పుడు 150 డివిజన్లు ఉండగా డివిజన్ల పునర్విభజనలో భాగంగా అవి 253కు పెరిగాయి. పాత నగరంలో జనాభా అధికంగా ఉన్నందువల్ల డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయినట్లుగా అధికారులు వివరిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో విలీనమైన 27 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో జనాభా అంతంతమాత్రమే. పాత గ్రేటర్ హైదరాబాద్?తో పోలిస్తే ఆయా స్థానిక సంస్థలు రెట్టింపు విస్తీర్ణంలో ఉన్నాయి. జనాభా మాత్రం 30లక్షలే. వాటి పరిధిలో 47 డివిజన్లు ఏర్పాటయ్యాయి.గతేడాది డిసెంబరు 3వ తేదీన జీహెచ్ఎంసీ 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లతో అతిపెద్ద నగరపాలక సంస్థగా ఆవిర్భవించింది. ప్రస్తుత జీహెచ్ఎంసీని 70లక్షల జనాభాతో కూడిన 6 జోన్లకు పరిమితం చేసి సగటున 35 లక్షల జనాభా ఉండేవిధంగా మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్లను 3 జోన్ల చొప్పున ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.

జీహెచ్ఎంసీ కార్పొరేషన్? : శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, ఖైరతాబాద్, గోల్కొండ, సికింద్రాబాద్

మల్కాజిగిరి కార్పొరేషన్ (ఎంఎంసీ) : మల్కాజిగిరి, ఎల్బీనగర్, ఉప్పల్

సైబరాబాద్ కార్పొరేషన్ (సీఎంసీ) : కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్

: రాజధాని హైదరాబాద్ నగర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిన విషయం విదితమే. దీనిలో భాగంగానే బాహ్యవలయ రహదారి(ఓఆర్?ఆర్) పరిధిలో ఉన్న 27 పురపాలికలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేసింది. దాంతో ఓ దశలో జీహెచ్ఎంసీ దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ కానుందనే ప్రచారం జరిగింది. కానీ, పరిపాలనా సౌలభ్యం కోసం దీన్ని మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పరిపాలన సజావుగా సాగేందుకు హైదరాబాద్ పరిధిలో పోలీసు, పురపాలక శాఖల సరిహద్దులు ఒకేవిధంగా ఉండేలా చూడాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవలే రాజధాని పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లను పునర్వ్యవస్థీకరించింది. హైదరాబాద్ పరిధిని పెంచడంతో పాటు రాచకొండను మల్కాజిగిరిగా మార్చనున్నట్లుగా సమాచారం.

## కమిషనర్ల ఏర్పాటుకు కసరత్తు

హైదరాబాద్, ఫిబ్రవరి 9, అధికారికంగా గ్రేటర్ హైదరాబాద్? మున్సిపల్? కార్పొరేషన్? మూడు మహా నగరపాలక సంస్థలుగా ఏర్పాటు కాలేదు గానీ పరిపాలన మాత్రం ఆ మేరకు మెల్లగా పట్టాలెక్కుతున్నట్లు కనబడుతుంది. మూడు జోన్లకు ఓ అదనపు కమిషనర్ చొప్పున నియమించిన ఆ ఇద్దరు అధికారులకు శనివారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ పరిపాలన బాధ్యతలపై స్పష్టమైన వివరాలను ఇచ్చారు. మీకు కేటాయించిన జోన్లకు సంబంధించిన పరిపాలన వ్యవహారాలను చక్కదిద్దుకోవాలని, జోనల్ కమిషనర్లతో పని చేయించుకోవడం మీ బాధ్యతే అని టెలీ కాన్ఫరెన్స్‌లో వారికి పలు రకాల సూచనలు చేశారు. కొనసాగింపుగా ఆయా జోన్ల పరిపాలన, ఆర్థిక, టౌన్ ప్లానింగ్ విభాగాలకు ఉన్నతాధికారులను సైతం నియమించారు.ప్రస్తుతం జీహెచ్?ఎంసీలో 12 జోన్లు, వాటి పరిధిలో 60 సర్కిళ్లు ఉన్నాయి.

జీహెచ్ఎంసీ పరిధి శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, ఖైరతాబాద్, సికింద్రాబాద్, గోల్కొండ జోన్లకు పరిమితం కానుంది. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్లతో గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీసీఎంసీ), మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్బీనగర్ జోన్లతో గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్(జీఎంఎంసీ) ఏర్పాటవుతాయని తెలుస్తోంది. జీఎంఎంసీ పరిధి అదనపు కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి, జీసీఎంసీ పరిధికి ప్రస్తుత అదనపు కమిషనర్ సృజనని కమిషనర్లుగా నియమిస్తూ పాలకమండలి పూర్తయ్యాక ఉత్తర్వు వెలువడుతుందని విశ్వసనీయ వర్గాల సమాచారంనూతన గ్రేటర్ కార్పొరేషన్ల టౌన్ ప్లానింగ్ వ్యవహారాల నిర్వహణను ఇద్దరు డైరెక్టర్ హోదాలో ఉన్న అధికారులకు అప్పగిస్తూ కమిషనర్ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై ఆయా జోన్ల పరిధిలోని నిర్మాణ అనుమతుల దరఖాస్తులు వారి ద్వారానే కమిషనర్ పర్మిషన్?కు వెళ్లనున్నాయి.విలీనంతో 300 డివిజన్ల పరిధిలోని నగరానికి 20శాతం మేర ఉద్యోగుల కొరత ఏర్పడింది. పారిశుద్ధ్య, టౌన్‌ప్లానింగ్ విభాగాల్లో ఎక్కువ ఖాళీలు ఉన్నాయని అధికారులు లెక్కలను తేల్చారు. మరో 1,500 మంది అవసరమని, ఉన్నతాధికారులతో తక్షణమే కమిటీ వేయాలని నిర్ణయించారు.జీహెచ్?ఎంసీ పాలకమండలి గడువు వచ్చే ఫిబ్రవరి 10తో ముగియనుంది. తర్వాత 300 డివిజన్లను మూడు భాగాలుగా చేసే ప్రక్రియ అధికారికంగా మొదలుకానుంది. మార్చి లేదా ఏప్రిల్‌లో ఎన్నికలు ఉంటాయనే ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. జులై నాటికి నిర్వహించకపోతే 2027 వరకు జరిగే అవకాశం ఉండదని సంబంధిత అధికారులు పలు విశ్లేషణలు చేస్తున్నారు. జనగణన పూర్తవుతుందని, కొత్త జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేపట్టి ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని చెబుతున్నారు.వంద, రెండు వందలు కాదు. ఏకంగా 4 వేలకుపైగా ఫిర్యాదులు జీహెచ్?ఎంసీ విస్తరణ సమస్యపై బుట్ట దాఖలయ్యాయి. డివిజన్లు పెంచండి, హద్దులు మార్చండంటూ రాజకీయ నేతలు, శివారు ప్రాంత ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను జీహెచ్ఎంసీ నిర్మొహమాటంగా తిరస్కరించడం పట్ల వారిలో ఆందోళన నెలకొంది. అందులో 90 శాతం అర్జీలు వేర్వేరు రాజకీయ పార్టీల నేతలవి కావడం గమనార్హం. ముందుగా నిర్ణయించుకున్నట్లుగానే డివిజన్ల పునర్విభజనను పూర్తి చేశారనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. జనాభా, విస్తీర్ణం దృష్ట్యా సమతూకం పాటించలేదని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలే కాకుండా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కూడా జీహెచ్?ఎంసీ విస్తరణను సవరించాలని కోరుతున్నారు.ఈ విస్తరణతో జీహెచ్ఎంసీ పరిధితో సరిపడా భూలభ్యత, రవాణా, నివాసం, వర్షపు నీటి పారుదల, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో సమగ్ర మెట్రోపాలిటన్ ప్రణాళికలు అమలు చేసే అవకాశం ఉంది. అలాగే కొత్తగా విలీనమైన ప్రాంతాలకు జీహెచ్ఎంసీ నిధులు, సాంకేతిక నైపుణ్యం, పారిశుధ్యం, దోమల నివారణ, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, అత్యవసర సేవలు వంటి ప్రామాణిక పౌర సేవలు మరింత మెరుగ్గా అందే అవకాశం ఉంది. ప్రపంచస్థాయి మెట్రోపాలిటన్ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే దిశగా ఈ ప్రక్రియ కీలక ఘట్టమని ప్రభుత్వం భావిస్తోంది.

## అన్నీ తామై... అంతా తామై...

కరీంనగర్, ఫిబ్రవరి 9 తెలంగాణలో 11 ఫిబ్రవరి మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి. ఏడు కార్పొరేషన్లు, 120 మున్సిపాలిటీల్లో నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. హామీలు గుప్పిస్తున్నారు. ఇక నేతలు కూడా రంగంలోకి దిగారు. పార్టీ గుర్తులపై జరిగే ఎన్నికలు కావడంతో ప్రధాన పార్టీలు అయిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌కు కీలకంగా మారాయి. కరీంనగర్, రామగుండం, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగనున్నాయి.కరీంనగర్, నిజామాబాద్‌లో బీజేపీ బలం ఎక్కువ. బండి సంజయ్, ధర్మపురి అర్వింద్ ఎంపీల ప్రభావం కార్పొరేషన్‌లపై పడనుంది. అందుకే వీరు అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు అన్నీ తామై చూసుకుంటున్నారు. ఇక కొత్త కార్పొరేషన్ మంచిర్యాలలో హిందుత్వ భావాలు ఎక్కువే. బీజేపీకి యువతలో పట్టు ఉంది. కానీ, ఎంపీ గడ్డం వంశీ, మంత్రి గడ్డం వివేక్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కాంగ్రెస్ పట్టు కారణంగా రెండు పార్టీలు సమానంగా పోటీ పడే అవకాశాలు ఉన్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మరో కీలక కార్పొరేషన్ రామగుండం. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, మంత్రి శ్రీధర్ బాబు అన్నీ తామై చూసుకుంటున్నారు. ఇక్కడ హస్తం హవా కొనసాగే అవకాశం ఉంది. గతంలో రెండుసార్లు ఇక్కడ గులాబీ జెండా ఎగిరింది.దక్షిణ తెలంగాణలోని నల్గొండ కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌కు మంచి పట్టు ఉంది. ఇక్కడ గెలవకపోతే కోమటిరెడ్డి మంత్రి పదవికే సవాల్‌గా మారనుంది. అందుకే కోమటిరెడ్డి సోదరులు అన్నీతామై చూసుకుంటున్నారు. ఇక ఇక్కడ బీజేపీ, బీఆర్ఎస్‌కు గెలుపు అవకాశాలు చాలా తక్కువ. బీఆర్ఎస్ కొంచెం ప్రభావం చూపవచ్చు. సీఎం సొంత జిల్లాలో ఉన్న మహబూబనగర్ కార్పొరేషన్ కూడా కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉంది. ఎంపీ డీకే.అరుణ ఉండడంతో బీజేపీ కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే కాంగ్రెస్‌కే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

ఉమ్మడి ఖమ్మంపై కాంగ్రెస్ పట్టు..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం కార్పొరేషన్లు కాంగ్రెస్ గెలుపు దాదాపుగా ఖాయం. ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్ రావు కాంగ్రెస్ గెలుపుకు కీలకం. పార్టీ అధికార ప్రయోజనం, స్థానిక నాయకుల ప్రభావం ఇక్కడ బలపడింది. ఇతర పార్టీలు పోటీ పడినా, కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అంచనా.ఈ ఎన్నికలు స్థానిక సమస్యల పరిష్కారం కూడా కీలకమే. బీజేపీ ఉత్తరంలో, కాంగ్రెస్ దక్షిణంలో బలం చూపుతుంది. ఓటర్లు అభివృద్ధి వాగ్దానాలు, పార్టీ లీడర్‌షిప్ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఫలితాలు రాష్ట్ర రాజకీయాలకు సూచనలు ఇస్తాయి.

## వానర మూకల మధ్య ఘర్షణ

జనగామ జిల్లాలో రెండు వానర సేనల మధ్య వార్ జరిగింది. దీన్ని చూసిన స్థానికులు భయబ్రాంతులకు గురైయారు. పాలకుర్తి మండలం వల్మిడిలో ఒకేచోట ఎదురుపడి వందల కోతులు దాడులు చేసుకున్నాయి. పరస్పరం ఒకదానికొకటి కోతులు దాడులు చేసుకోవడంతో భయాందోళనలకు దారితీపాయి. స్థానికులు కోతుల స్వైరవిహారం నుండి తమను రక్షించండి అని వేడుకుంటున్నారు.

## హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు. భూసేకరణ అడుగులు

హైదరాబాద్, ఫిబ్రవరి 9,హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం పనులపై కీలక అప్డేట్ వచ్చింది. ఈ భాగానికి త్వరలో టెండర్లు పడనుండగా.. 1,895 హెక్టార్ల భూసేకరణ జరగాల్సి ఉంది. వీటితో పాటు.. ఆర్మూర్-మంచిర్యాల, మహబూబ్‌నగర్ మార్గాల్లో 1,372 హెక్టార్లకు గానూ కేవలం 255 హెక్టార్లే పూర్తయ్యాయి. భూసేకరణ ప్రక్రియ వేగవంతమైతేనే ఎన్‌హెచ్ఏఐ పనులు పట్టాలెక్కనున్నాయి.తెలంగాణ గేమ్ ఛేంజర్‌గా హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని మౌలిక సదుపాయాల కల్పనలో అత్యంత కీలకమైన ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులకు సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ భావిస్తోంది. ఆర్ఆర్ఆర్‌తో పాటు పలు జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణే ప్రధాన అడ్డంకిగా మారింది.హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం పనులు ప్రారంభించేందుకు ఎన్‌హెచ్ఏఐ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం 1,895 హెక్టార్ల భూమి అవసరం. కాగా ఇప్పటికే 1,862 హెక్టార్లకు సంబంధించి 3డీ నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. భూసేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకోవడంతో.. మరోసారి టెండర్లను ఆహ్వానించేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చితే నగరం చుట్టూ రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి.రాష్ట్రంలో కేవలం రీజినల్ రింగు రోడ్డే కాకుండా, మరిన్ని కీలక జాతీయ రహదారుల పనులు కూడా భూసేకరణ గండం దాటాల్సి ఉంది. ఆర్మూర్ నుండి మంచిర్యాల వరకు, మహబూబ్‌నగర్ పరిధిలో పనులు ప్రారంభం కావాల్సి ఉంది. జగిత్యాల- మంచిర్యాల, మహబూబ్‌నగర్- గూడెబల్లూర్, ఆర్మూర్- జగిత్యాల, జగిత్యాల- కరీంనగర్ ప్రాజెక్టులో పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నాలుగు రహదారుల కోసం మొత్తం 1,372 హెక్టార్ల భూమి అవసరం. ఇప్పటి వరకు కేవలం 255 హెక్టార్లు మాత్రమే సేకరించారు. మిగిలిన భూసేకరణ వివిధ దశల్లో పెండింగ్‌లో ఉండటం ప్రాజెక్టుల నిర్మాణం ఆటంకంగా మారింది.జగిత్యాల-కరీంనగర్ రహదారి విస్తరణకు సంబంధించి రైల్వే శాఖ నుంచి రావాల్సిన అనుమతులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు. మరోవైపు, ఈ రహదారుల పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తి అయింది. పనుల పర్యవేక్షణ కోసం త్వరలోనే కన్సల్టెన్సీ సంస్థలను ఎంపిక చేయాలని ఎన్‌హెచ్ఏఐ డిసైడ్ అయింది. భూసేకరణ కొలిక్కి వస్తేనే కన్సల్టెన్సీల నియామకం, క్షేత్రస్థాయి పనులకు అడ్డంకులు తొలిగిపోతాయని అధికారులు చెబుతున్నారు.ఈ ప్రాజెక్టుల కోసం భారీ నిధులను కేటాయించినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను ఎంత వేగంగా పూర్తి చేస్తుందనే దానిపైనే వీటి భవితవ్యం ఆధారపడి ఉందని నిపుణులు చెబుతున్నారు. భూసేకరణ పూర్తయి, క్లియరెన్స్ లభిస్తేనే కాంట్రాక్టర్లు పనులు మొదలుపెట్టే అవకాశం ఉంటుందన్నారు. ఆర్ఆర్ఆర్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే తెలంగాణ ఆర్థిక ముఖచిత్రం మారడమే కాకుండా.. జిల్లాల మధ్య కనెక్టివిటీ కూడా పెరుగుతుందని అంటున్నారు.

# పోటీలోనూ..ఆమెదే రాజ్యం...

## 50 శాతానికి మించి బరిలో మహిళలు

హైదరాబాద్, ఫిబ్రవరి 9, తెలంగాణలో మరోసారి ఎన్నికల సందడి మొదలైంది. రాష్ట్రంలో 11వ తేదీన జరగనున్న ఏడు నగర పాలక సంస్థలు, 116 పురపాలక సంఘాల ఎన్నికల్లో మొత్తం 12,944(ఏకగ్రీవాలతో కలిపి) మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. పురపాలక ఎన్నికల్లో పురుష అభ్యర్థుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు. మొత్తం పోటీదారుల్లో 6,508 మంది (50.27శాతం) మహిళా అభ్యర్థులు ఉన్నారు. పురుష అభ్యర్థులు 6,436 (49.73 శాతం) మంది.

నగరపాలికల్లో అత్యధికంగా కరీంనగర్‌లో 66 డివిజన్లకు 398 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.

పురపాలికల్లో ఆదిలాబాద్‌లో అత్యధికంగా 49 వార్డులకు 314 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అత్యల్పంగా కొడంగల్ మున్సిపాలిటీలో 12 వార్డులకు 34 మంది మాత్రమే ఎన్నికల బరిలో నిలిచారు.

నగరపాలికల పరంగా పరిశీలిస్తే మహబూబ్‌నగర్‌లో అత్యధికంగా 127 మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. పురపాలికల్లో ఆదిలాబాద్‌లో 93 మంది పోటీలో నిలిచారు. ఈ మేరకు అభ్యర్థుల జాబితాను తెలంగాణ ఎన్నికల సంఘం విడుదల చేసింది.పార్టీల వారీగా పోటీ చేసే స్థానాలు : రాష్ట్రవ్యాప్తంగా ఏ పార్టీ ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తోందనే వివరాలను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. 2,948 (98.3 శాతం) స్థానాల్లో అధికార కాంగ్రెస్? పార్టీ పోటీచేస్తోంది. భారత రాష్ట్రసమితి? 2,878 స్థానాల్లో (96 శాతం), బీజేపీ 2,634 (87.3 శాతం), ఇండిపెండెంట్ అభ్యర్థులు 2,786 (94 శాతం), జనసేన పార్టీ 332 స్థానాల్లో (11.1 శాతం), మజ్లిస్ 282 (9.4శాతం), ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 288 (11.1శాతం), బీఎస్పీ 213 (7.1శాతం), సీపీఐ 168 (5.6 శాతం), సీపీఎం 108 ( 4.2శాతం), ఆప్ 38 (1.2 శాతం), ఐయూఎంఎల్ 9 (0.3శాతం) స్థానాలకు పోటీ చేస్తున్నాయి.

కార్పొరేషన్లు, పురపాలికలవారీగా : ఏడు కార్పొరేషన్ల పరిధిలో 414 డివిజన్లు ఉన్నాయి. వీటి పరిధిలో 2,225 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. పురపాలికల వారీగా చూస్తే 116లో 10,719 మంది పోటీ చేస్తున్నారు.

అభ్యర్థుల విద్యార్హతలు : నగర, పురపాలక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారిలో కొంతమంది నిరక్షరాస్యులున్నారు. ఆ వివరాలు ఇవే

| విద్యార్హత | సంఖ్య |
|---|---|
| పోస్టు గ్రాడ్యుయేట్లు | 775 |
| గ్రాడ్యుయేట్లు | 2,903 |
| అండర్ గ్రాడ్యుయేట్లు | 7,917 |
| నిరక్షరాస్యులు | 1,291 |

: నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల ఎన్నికల్లో 14 మంది ఏకగ్రీవమైనట్లుగా ఎస్?ఈసీ( రాష్ట్ర ఎన్నికల సంఘం) ప్రకటించింది. ఇందులో ఇద్దరు నగరపాలికల పరిధిలోని వారు కాగా 12 మంది పురపాలికల్లోని అభ్యర్థులు. మొత్తం 14లో 12 మంది అధికార కాంగ్రెస్ అభ్యర్థులు కాగా ఇద్దరు బీఆర్ఎస్? పార్టీకి చెందిన వారని ఎస్?ఈసీ పేర్కొంది.హస్తం పార్టీకి రెండు డివిజన్లు ఏకగ్రీవమయ్యాయి. మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లోని 58వ డివిజన్‌లో రమాదేవి, రామగుండం కార్పొరేషన్‌లోని ఒకటో డివిజన్‌లో మాడిపల్లి విజయలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.పలుచోట్ల పురపాలికల్లో అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్?ఈసీ) ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ తరఫున చౌటుప్పల్‌లో చింత ఉమామహేశ్వరి అనే అభ్యర్థి (17వవార్డు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హాలియాలో పిల్లి చంద్రకళ(10), ఎదులాపురంలో తమ్మినేని మంగతాయి(15), హుజూర్‌నగర్‌లో నాగలక్ష్మి(3), కోదాడలో దేవరపల్లి మల్లేశ్వరి(11), వై.కుసుమకుమారి(31), కట్టెబోయిన జ్యోతి(21), మెదక్‌లో గొడల మానస(32), వికారాబాద్‌లో అనంతరెడ్డి(1), యాదగిరిగుట్టలో గుండిపల్లి వాణి (10)లు ఎన్నిక ఏకగ్రీవమైంది. బీఆర్ఎస్? తరఫున అలంపూర్‌లో విక్రం(10), వికారాబాద్‌లో విజయలక్ష్మి (15వ వార్డు) ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఎస్?ఈసీ వెల్లడించింది.

# ప్రైవేటు బస్సులో ప్రయాణికుడు మృతి



.తిరుపతి బస్సులో ప్రయాణికుడు ఆకస్మిక మృతి చెందాడు. పూతలపట్టు నాయుడుపేట ప్రధాన రహదారిలోని చంద్రగిరి మండలం ఐతే పల్లి వద్ద సోమవారం ఉదయం ఘటన జరిగింది. విశాఖపట్నం నుండి బెంగళూరు వైపు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్ లో మృతుడు డు శేఖర్ (48)గా గుర్తించారు. ప్రయాణికుడి సెల్ ఫోన్ నిరంతరం మోగుతుండడంతో తోటి ప్రయాణికులు గమనించి డ్రైవర్ కు సమాచారం అందించారు. డ్రైవర్ ప్రయాణికుడిని లేపిన చలనం లేకపోవడంతో చంద్రగిరి పోలీసులకు సమాచారం ఇచ్చారు. చంద్రగిరి పోలీసులు బస్సు వద్దకు చేరుకుని అతని లగేజ్ తో పాటు మృతదేహాన్ని చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సెల్ ఫోన్ ఆధారంగా కర్ణాటక రాష్ట్రం,హోసూర్ జిల్లా వాసిగా గుర్తించి బంధువులకు చంద్రగిరి ఎస్సై ప్రవల్లిక సమాచారం అందజేసారు.

# సీఎం చంద్రబాబును కలిసిన టీటీడీ ఈవో



అమరావతి టీటీడీ ఈవోగా అదనపు బాధ్యతలు స్వీకరించిన సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల టీటీడీ ఈవో గా అదనపు బాధ్యతలు స్వీకరించిన రవిచంద్ర, సీఎం ని కలిసి తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందించారు.

# 17వ వార్డులో ముమ్మర ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలమందలి నరసయ్య.

## నన్ను మీ సహోదరుడిగా ఆశీర్వదించండి. వార్డ్ అభివృద్ధికి సహకరించండి.

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలమందలి నరసయ్య ముమ్మర ప్రచారం చేస్తూ గడప గడపకు వెళుతూ ప్రతి ఒక్కరిని




ఆప్యాయతగా పలకరిస్తూ, మీ అందరి ఆదరాభిమానాలతో నాకు కేటాయించిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని, వార్డు అభివృద్ధికి మన ప్రియతమ నాయకులు నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున మున్సిపల్ నుండి నిధులను తీసుకువచ్చి మన వార్డు అభివృద్ధికి నా వంతు కర్తవ్యం గా పాటుపడతానని, మీ యొక్క సహాయ సహకారాలు అందిస్తారని, నేను మన వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క అవసరాలు తెలుసుకుంటూ, వార్డు ప్రజల కు ఏమేమి అవసరాలు ఉన్నవో సుదీర్ఘంగా సమీక్ష చేసి 17వ వార్డు లో గల ప్రజలకు అన్ని విధాలుగా సహకరిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ కాలవలు నిర్మాణం, అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరం ఉన్న కొలది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత కరెంటు పథకం, గ్యాస్ సబ్సిడీ పథకం, వికలాంగులకు, వయోవృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు రావటానికి ప్రయత్నం చేస్తానని, నన్ను మీ సహోదరుడిగా ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తారని, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను ఆశీర్వదిస్తారని మీ తోపుట్టుగా మీకు పేరు పేరునా నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులో గల స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళ సోదరీ, సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల తర్వాతే కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి ఎంపిక ఎమ్మెల్యే టీఆర్ఆర్

పరిగి ఎన్నికల్లో ఓటమి భయంతోనే ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని ఇప్పటికే ప్రకటించిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎవరినీ చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించలేదని ఆయన స్పష్టం చేశారు. ??మా పార్టీ విధానం ప్రకారం ముందుగా మా కౌన్సిలర్ అభ్యర్థులందరూ గెలిచిన తర్వాత, సీనియర్ నాయకులంతా కలిసి చర్చించి, ఆలోచన చేసి అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తిని మున్సిపల్ చైర్మన్గా ఎన్నుకుంటామని తెలిపారు.

## పోలీసులకు వార్నింగ్ ఇచ్చిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

నల్గొండ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. నా పేరు చెప్తే మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే చప్పుడు చేయడు, మీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక మాట మాట్లాడడని అన్నారు. మీ ఎమ్మెల్యే కి సోయి లేదు, వాడు తాగి పన్నడు. పోలీసులు ఉత్సాహం ప్రదర్శిస్తే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# బీటీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని

సికింద్రాబాద్ సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని రహదారులు అభివృద్ధి చేసిన ఘనత తమకే దక్కుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం సనత్ నగర్ డివిజన్ లో మూడు ప్రాంతాలలో ఒక కోటి 68 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న బి టి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ముందుగా రవీంద్ర నగర్ పార్క్ వద్ద 16 లక్షల రూపాయల వ్యయంతో, నెహ్రూ నగర్ పార్క్ వద్ద 75 లక్షల రూపాయల వ్యయంతో, సనత్ నగర్ బస్టాండ్ వద్ద 77 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. నెహ్రూ నగర్ లోని ప్రభుత్వ హాస్పిటల్ ను ఆకస్మికంగా సందర్శించి మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా?, రోజు ఎంత మంది వైద్యం కోసం హాస్పిటల్ కు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 కు ముందు నియోజకవర్గ పరిధిలోని రహదారులు సక్రమంగా లేకపోవడం, నిత్యం రోడ్లపై మురుగు నీరు ప్రవహించి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. 2014 లో తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వ హయాంలో సుమారు 900 కోట్ల రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. మెయిన్ రోడ్లు, కాలనీలు, బస్తీలు అనే తేడా లేకుండా అన్ని రహదారులను కోట్లాది రూపాయలను ఖర్చు చేసి అభివృద్ధి చేసినట్లు చెప్పారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం ముందు ఉన్న రోడ్డు ఇరుకుగా ఉండి వాహనదారులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులలో కనకదుర్గమ్మ దేవాలయం నుండి ఫతే నగర్ ఫ్లై ఓవర్ వరకు విశాలమైన రోడ్డును నిర్మించడమే కాకుండా డివైడర్లను నిర్మించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇదే కాకుండా 60 ఫీట్ రోడ్డు, ఫతే నగర్ ఫ్లై ఓవర్ నుండి ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ వరకు కూడా తాను వచ్చిన తర్వాతనే రోడ్ల విస్తరణ పనులు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత ట్రాఫిక్ పెరిగిపోవడం వలన ఫతే నగర్ ఫ్లై ఓవర్ పై తరచూ వాహనాలు నిలిచిపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఫతే నగర్ ఫ్లై ఓవర్ విస్తరణ, సనత్ నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం 100 కోట్ల రూపాయలను మంజూరు చేసి పనులకు నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ శంఖుస్థాపన చేసినట్లు వివరించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పనులను రద్దు చేసిందని చెప్పారు. తాను నిత్యం ప్రజల ప్రజల మధ్య ఉంటూ వారి అవసరాలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, అమీర్ పేట సర్కిల్ ఆఅ సుజాత, ఆఇ మహేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ హిందూజా, శానిటేషన్ ఆఇ వెంకటేష్, ఎలెక్ట్రికల్ ౦ఇ శంకర్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, ఖలీల్, రాజేష్ ముదిరాజ్, సీనియర్ సిటిజన్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు పార్థసారధి, రమేష్ గౌడ్, అర్జున్ గౌడ్, జమీర్, సమి ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసమంగాపురం బ్రహ్మోత్సవాల్లో ఆకట్టుకుంటున్న విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణలు

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా టీటీడీ చేపట్టిన విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. శ్రీనివాసమంగాపురం పరిసర ప్రాంతాలు, జాతీయ రహదారులు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు భక్తులను మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి. ఇవి బ్రహ్మోత్సవాల వైభవాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్తూ పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సవంగా మారుస్తున్నాయి.బ్రహ్మోత్సవాల్లో భాగంగా చిన్న, మధ్య, పెద్ద పరిమాణాల్లో సుమారు 75కు పైగా అద్భుతమైన ఇల్యూమినేషన్ బోర్డులు ఏర్పాటు చేశారు. నాలుగు మాడ వీధులలో గరుత్మంతుడిపై మహావిష్ణువు, లక్ష్మీదేవి, ఆభరణాల వేంకటేశ్వర స్వామి, వినాయకుడు, లక్ష్మీ, గజవాహనం, ఆదిశేషుడిపై మహావిష్ణువు, దశావతారాలు, అష్టలక్ష్మి తదితర రూపాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.అదేవిధంగా, శ్రీనివాసమంగాపురం?చెర్లోపల్లి పరిసర ప్రాంతాల్లో దశావతారాలు, అష్టలక్ష్ములు, శ్రీవేంకటేశ్వర స్వామి, మహావిష్ణువు?లక్ష్మీదేవి, గజవాహనంపై లక్ష్మీదేవి, శంఖు?చక్రాలు, ఏనుగులు, కమలాలు, వారాహావతారం, తోరణాలు, చిన్న లక్ష్మీదేవి రూపాలు, అభయహస్తం, వజ్రకిరీటం, కటిహస్తం, నైన్ వాట్స్ తోరణాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.చెర్లోపల్లి?శ్రీనివాసమంగాపురం, చంద్రగిరి?కాలూరు మార్గాలు, జాతీయ రహదారుల వెంట ఎల్.ఈ.డి లైట్లతో డిజైన్ చేసిన ఆర్చ్‌లు ఏర్పాటు చేశారు. పుదిపట్ల జంక్షన్, శ్రీనివాసమంగాపురం?తిరుపతి పరిసరాలు, ఆలయ పుష్కరిణి, ఆలయం లోపల మరియు వెలుపల, నాలుగు మాడ వీధులు, కార్ పార్కింగ్ ప్రాంతం, శ్రీనివాసమంగాపురం?నరసింగాపురం జంక్షన్, చంద్రగిరి బస్టాండ్, శ్రీనివాసమంగాపురం రైల్వే గేట్ తదితర ప్రాంతాలు రాత్రి వేళల్లో రజతంలా మెరిసిపోతూ బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక శోభను అందిస్తున్నాయి.బ్రహ్మోత్సవాల నిర్వహణకు మూడు నెలల ముందుగానే టీటీడీ ఎలక్ట్రికల్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది విద్యుత్ అలంకరణల ఏర్పాట్లను చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. శ్రీనివాసమంగాపురం అంతటా విద్యుత్ కాంతుల వెలుగులు భక్తుల హృదయాలను ఆకట్టుకుంటున్నాయి.

# అధికారులు క్షేత్రస్థాయిలో ఉదాసీనత లేకుండా పని చేయాలి పవన్ కళ్యాణ్

అమరావతి మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేస్తున్న పథకాలపై సమీక్షించుకుయిన్నాం. పల్లె పండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 11,328 కోట్లు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. జ ల ్ జీవన్ మిషన్ ద్వారా రూ. 10 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభం అయ్యాయి. నగర వనాలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అటవీశాఖ ద్వారా చేపడుతున్నాం. తక్కువ ఆర్థిక వనరులతోనే రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రప్రభుత్వానికి పూర్తిగా సహకారం అందిస్తున్నారు. నిధుల కొరత ఉన్నప్పటికీ నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకునే ప్రయత్నం చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో ఉదాసీనత లేకుండా పని చేయాలి... దీనిని అధిగమించేలా మన కార్యచరణ ఉండాలి. ఈ గ్యాప్స్ ను సవరించుకుని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో అమలు అవుతున్న కార్యక్రమాల్ని పర్యవేక్షించాలని సూచించారు.

## సూర్యప్రభ వాహనంపై శ్రీకపిలేశ్వరస్వామివారి కటాక్షం

తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన సోమవారం ఉదయం 7 గంటలకు శ్రీ కపిలేశ్వర స్వామివారు సూర్యప్రభ వాహనంపై కటాక్షించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. చీకటిని ఛేదించి లోకానికి వెలుగు ప్రసాదించేవాడు సూర్యుడు. సూర్యుని ప్రభ లోకబంధువైన కోటిసూర్యప్రభామూర్తి శివదేవునికి వాహనమైంది. మయామోహాంధకారాన్ని తొలగించే సోమస్కందమూర్తి, భక్తులకు సంసారతాపాన్ని తొలగిస్తున్నారు. అనంతరం శ్రీ స్సోమస్కందమూర్తి, శ్రీకామాక్షి దేవి అమ్మవారికి స్నపన తిరుమంజనం ఘనంగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. వాహనసేవలో ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలను వినోదంతో మభ్యపెట్టే ప్రయత్నాలు

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డిలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలు రాగానే జగ్గారెడ్డికి సదాశివపేట,సంగారెడ్డి పట్టణ ప్రజలు ఒక్కసారిగా గుర్తుకు వస్తారు ఎన్నికల సందర్భంగా ఉచితంగా వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఆయనకు అలవాటు ఎన్నికలు రాగానే ఆయన కుటుంబ సభ్యులంతా ప్రచార రంగంలోకి దిగడం కూడా సహజమైపోయిందన్నారు కానీ ఎన్నికలు పూర్తయ్యాక మాత్రం ప్రజలకు ఎవ్వరూ కనిపించరు ప్రజలను వినోదంతో మభ్యపెట్టే ప్రయత్నాలు ఇక పనిచేయవని, సంగారెడ్డి--సదాశివపేట ప్రజలు అన్నీ గమనిస్తున్నారు,ఎన్నికలప్పుడే కాదు, ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకత్వమే కావాలి సంగారెడ్డి ముఖం చూడను అని ఇక్కడి నాయకుడు ఆనవాయితీగా చెప్పడం ప్రజాస్వామ్యానికే అవమానం సమావేశాల్లో మాట్లాడే మాటలన్నీ అబద్ధాల పుట్ట ప్రజలు ఇక ఆ మాటలను నమ్మే స్థితిలో లేరు సదాశివపేటలో ప్లాట్లు ఇప్పిస్తామని గాల్లో మాటలు చెబుతున్నారు,నిజంగా దమ్ముంటే మంత్రి, కలెక్టర్‌తో కలిసి అధికారికంగా ప్రకటించాలి లేదంటే ఇవన్నీ ఎన్నికల డ్రామాలే సర్టిఫికెట్లు ఫేక్ అని అధికారులే చెబుతుంటే,మళ్లీ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు పేదలు, బడుగు-బలహీన వర్గాలకే నిజమైన లాభం చేకూరితే మేమే ముందుగా సంతోషిస్తాం మూర్ఖంగా మాట్లాడే నేతలను నోటికి వచ్చినట్టు మాట్లాడే నాయకత్వాన్ని

ప్రజలు ఎప్పుడో తిరస్కరించారు,అయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్లాట్లు ఎందుకు అడగలేదో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చినప్పుడే సంగారెడ్డి, సదాశివపేట ప్రజలు గుర్తుకు రావడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనం రెండు మున్సిపాలిటీల్లో గెలవలేమని ముందే అర్థమై

ఇప్పుడు కుటుంబాల్ని ముందుకు పెట్టి తిరగడంప్రజలను మభ్యపెట్టే చివరి ప్రయత్నం ముఖ్యమంత్రి, జిల్లామంత్రి ఇంచార్జి మంత్రి కూడా ఈ రెండు మున్సిపాలిటీలపై నోరు విప్పలేకపోవడం ఇక్కడి పరిస్థితితులు తెలుసు జవాబు దారిగిన ఉన్న వారు జిల్లా మంత్రి, ఇంచార్జి మంత్రి వారు ఫ్లాట్ గురించి ప్రకటన చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుంది,నీతి, నిజాయతీ లేని నాయకత్వాన్ని పక్కన పెట్టి

నిజంగా ప్రజల కోసం నిలబడే నాయకులను గెలిపించాలని పిలుపునిచ్చారు,ఏ మాట చెప్పినా, ఏ పని చేసినా మేము జవాబుదారీగా ఉంటాం,ఆయన మాటలకు ఊసరవెల్లికే కాదుప్రజల సహనానికే సిగ్గు పడే పరిస్థితి అని అన్నారు,మీడియా సమావేశంలో మాజీ టీఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఇంచార్జి రాజనర్సు, సోమిరెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలి :

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### పదో తరగతి విద్యార్థుల కోచింగ్, హాస్టల్స్ ఫిర్యాదు పెట్టెలు, ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష



**హనుమకొండ జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి9:**పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా నిర్వహిస్తున్న ప్రత్యేక కోచింగ్ తరగతులపై మండలాల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం అనంతరం, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పదో తరగతి పాఠశాలలు, ప్రభుత్వ హాస్టల్స్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెలకు సంబంధించిన అంశాలు, విద్యార్థుల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ --ఎస్ఐఆర్) పురోగతిపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లాలోని మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమితులైన వివిధ శాఖల జిల్లా అధికారులను ఆయా పాఠశాలలు,హాస్టల్స్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులు, వసతులు, బోధన విధానం, విద్యార్థులకు అందుతున్న సేవలపై పూర్తి వివరాలు తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు.అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియ క్షేత్రస్థాయిలో ఏ విధంగా జరుగుతోందో సమీక్షించి, సర్వే నిర్వహణ తీరుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా ఉన్నత పాఠశాలలు, హాస్టల్స్‌ను సందర్శించాలని, పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక కోచింగ్ తరగతులు సమర్థవంతంగా జరుగుతున్నాయా లేదా పరిశీలించాలని తెలిపారు. హాస్టల్స్‌లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్సులను ఓపెన్ చేసి అందులో వచ్చిన ఫిర్యాదులను కేటగిరీలుగా నమోదు చేసి, సంబంధిత వివరాలతో కూడిన నివేదికను వారం రోజులలో అందజేయాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్యను ఆదేశించారు. అదేవిధంగా పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్పెషల్ కోచింగ్ క్లాసులను మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.అలాగే జిల్లాలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లా అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో ప్రక్రియ పురోగతిపై వివరాలు సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్వో వై.వి. గణేష్, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిస్తాం:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:**జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

సోమవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల కలెక్టర్లతో కలిసి మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలలో ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఓటర్ గుర్తింపు పత్రాల పంపిణీ పూర్తయ్యిందని, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని పేర్కొన్నారు. ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల కోసం పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకులు వీరా రెడ్డి, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్, ఎక్సైజ్ అధికారి ఎం.ఏ. రజాక్, సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుకు రూ. 8కోట్లు

### మహాత్ముడి విగ్రహం సాక్షిగా హామీ ఇస్తున్నా...

### చెప్పిన ప్రతి మాట నిలబెట్టుకుంటా...

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సదాశివపేటలోటిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎన్నికల సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ సదాశివపేటలో 26మంది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుకు రూ. 8కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేపిస్తాను సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి 26వార్డులకు కలిపి మొత్తం రూ. 208కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తాను,పట్టణంలో 2013లో ఇళ్ల స్థలాల పట్టాలిచ్చిన 5,500మందితో పాటు కిరాయి ఇళ్లలో ఉండే వాళ్లకూ ఇంటి స్థలాలు ఇప్పిస్తాను,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి ల సహకారం తో ఇళ్ల స్థలాలు ఇప్పిస్తాను,రూ. 150కోట్లు ఖర్చు చేసి రెండేళ్లలో సదాశివపేట మున్సిపాలిటీకి మంజీరా నీళు అందిస్తాను,పట్టణం మధ్యలో అందరికీ అందుబాటులో ఉండేలా పాత ప్రభుత్వాసుపత్రి వద్ద



కొత్త భవనం నిర్మిస్తాను మహిళల కోరిక మేరకు సదాశివపేట పట్టణంలో పిల్లలు,యువత కోసం స్విమ్మింగ్ పూల్,స్టేడియం కట్టిస్తాం తట్టుకోలేని కష్టంలో వున్నవాళ్లు నా ఇంటి తలుపు తట్టండి.. మీకు అండగా వుంటా సదాశివపేట మున్సిపాలిటీ మీద కాంగ్రెస్ జెండా ఎగరాలి అని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి,సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, చేర్యాల ఆంజనేయులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ,సదాశివపేట మండల అధ్యక్షుడు సిద్దు, ముఖ్య కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సెలవులు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 09:**మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు 2వ సాధారణ ఎన్నికల నిర్వహణ లో భాగంగా పోలింగ్‌కు ముందురోజు అనగా 10.02.2026న, పోలింగ్ రోజున అనగా 11.02.2026న, ఓట్ల లెక్కింపు రోజున అనగా 13.02.2026న మెడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలో ఎన్నికల నోటిఫై చేసిన ప్రాంతాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ మరియు ప్రైవేట్ పాఠశాలలు/జూనియర్ కళాశాలలకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సెలవు ప్రకటించారు. పోలింగ్/కౌంటింగ్ కోసం గుర్తించబడిన విద్యా సంస్థల భవనాలు షెడ్యూల్ ప్రకారం ఎన్నికల అధికారుల వినియోగానికి అందుబాటులో ఉంచాలని, పైన పేర్కొన్న తేదీలలో పోలింగ్ సిబ్బందికి అప్పగించాల్సిందిగా ఆదేశించారు.

# కళింగపట్నం చేరుకున్న సిఐఎస్ఎఫ్ కోస్టల్ సైక్లథాన్

శ్రీకాకుళం భారతదేశ సముద్ర తీర భద్రత కేవలం రక్షణ దళాలతోనే సాధ్యం కాదని, తీర ప్రాంత ప్రజల, ముఖ్యంగా మత్స్యకారుల క్రియాశీల భాగస్వామ్యంతోనే ఇది మరింత పటిష్టం అవుతుందని సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ ప్రవీర్ రంజన్ పేర్కొన్నారు. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక వందే మాతరం కోస్టల్ సైక్లథాన్-2026 కార్యక్రమం శ్రీకాకుళం కళింగపట్నంకు చేరింది.ఈ యాత్రలో భాగంగా దేశవ్యాప్తంగా 52 తీర ప్రాంత గ్రామాలను సీఐఎస్ఎఫ్ దత్తత తీసుకుంటోందని ప్రవీర్ రంజన్ వెల్లడించారు. ఈ గ్రామాల్లో ఏడాది పొడవునా విద్య, క్రీడలు, మౌలిక సదుపాయాల కల్పన వంటి సామాజిక బాధ్యత కార్యక్రమాలను ఓఎన్జీసీ, పోర్ట్ అథారిటీల సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లోని బఖాలీ నుండి ఒక బృందం, గుజరాత్‌లోని లఖ్‌పత్ నుండి మరో బృందం తన ప్రయాణాన్ని మొదలుపెట్టిందని, ఈ రెండు బృందాలు 9 తీరప్రాంత రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల గుండా సుమారు 6,600 కిలోమీటర్లు ప్రయాణించి, ఫిబ్రవరి 22న కేరళలోని కొచ్చి వద్ద తమ యాత్రను ముగిస్తాయన్నారు.



# ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత కాంగ్రెస్ దే

## ప్రచారంలో పాల్గొన్న కోరం కనకయ్య మువ్వా విజయబాబు మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి 09 (ప్రజాబలం)** గతంలో ఎన్నో పార్టీలు మున్సిపాలిటీని కైవసం చేసుకున్నప్పటికీ, ఏమాత్రం అభివృద్ధి చేయలేకపోయిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని, ప్రస్తుత ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీని హస్తగతం చేసుకుంటుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.

మున్సిపల్ ఎన్నికల ప్రచార ప్రచార పర్వం సోమవారంతో ముగియనుండగా ఇల్లందు మున్సిపాలిటీలో వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఎలాగైనా మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా కోరం కనకయ్య మువ్వా విజయ్ బాబు మల్లి బాబు యాదవ్ డప్పుల మోతలతో, కోలాట నృత్యాలతో, కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ ఓటర్లను ఆకర్షిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుండి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు, ఈ బడ్జెట్లో పెన్షన్ల పెంపు ప్రక్రియ, అదేవిధంగా రైతుబంధు, లాంటి పథకాలు అమలు అవుతాయని, కేవలం రెండు సంవత్సరాల లోనే మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా 6 గ్యారంటీల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని, వ్యక్తిగతంగా రాష్ట్ర మంత్రివర్యులు మనందరి, అభివృద్ధిని కాంక్షించే అభివృద్ధి ప్రదాత పొంగులేటి శీనన్న తో మాట్లాడి ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లు, అభివృద్ధి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేసి, ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధిని చేయకుండా ఆ పార్టీ నాయకులు మాత్రమే అభివృద్ధి చెందారని, ఇల్లందు అభివృద్ధి నిధులపై దృష్టి పెట్టకుండా వారి సొంత అభివృద్ధిపై దృష్టి పెట్టిన బిఆర్ఎస్ నాయకులను ఏం అభివృద్ధి చేశారని నిలదీయాలని, కారు మూడు ముక్కలయ్యే పరిస్థితి వచ్చిందని, వారి మాటలు ఎట్టి పరిస్థితుల నమ్మవద్దని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 11 12 13 వ వార్డుల అభ్యర్థులు రంప రమ్య మడుగు సాయి సుధా, వెంకటలక్ష్మి జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, ధనియాకుల హనుమంతరావు రాశీ రెడ్డి జగన్నాథ్ రెడ్డి తోటకూరి శివయ్య గింజల నర్సిరెడ్డి, గుజ్జర్లపూడి రాంబాబు నల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యం, శంకువార్ మోహన్, ఫ్రాన్సిస్, శంకువార్ రాజు, బంటు ఐలయ్య, బాల ప్రసాదు ఎర్రం కుమార్, కోపెల్ల రవి, గంగరాజు, నన్నే బోయిన రవి మద్ది జంపయ్య,, మడుగు సాంబ, హరిబాబు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు



# వికారాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్లు 25 పైన ఘనవిజయం పక్క మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గారి కొండల్ రెడ్డి

## వికారాబాద్ ప్రచారంలో మర్పల్లి దే జోరు

**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 9 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** వికారాబాద్ మున్సిపాలిటీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనా గారి కొండల్ రెడ్డి వికారాబాద్ మున్సిపాలిటీలో 25 కి పైగా కౌన్సిలర్లు ఘన విజయం సాధిస్తారని వికారాబాద్ లో చైర్మన్ గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్తె గడ్డం అనన్య చైర్మన్గా వికారాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా పక్క ఘనవిజయం సాధిస్తుందని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టరేట్ అవార్డు గ్రహీత సనా గారి కొండల్ రెడ్డి తెలిపారు ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున పెద్దలు సీనియర్ నాయకులు కార్యకర్తలు మర్పల్లి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున వికారాబాద్ పట్టణంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నట్టు తెలిపారు



# ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు.

సిరిసిల్ల పట్టణం గీతానగర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సోమవారం రోజున ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాబాయి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పరిశీలనలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తాసిల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులు పకడ్బందీగా చేయాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్







**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి -09 (ప్రజాబలం ప్రతినిధి)**మహా శివరాత్రి జాతర నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు, వేములవాడ మున్సిపల్, శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలో పారిశుధ్య పనులు పకడ్బందీగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ ను పలు జోన్లుగా పారిశుధ్య పనుల నిర్వహణకు వేములవాడ మున్సిపల్, శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ అధికారులు.. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులకు ఇంచార్జి బాధ్యతలు అప్పగించి.. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. ఈ నెల 14 వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు వేములవాడలో మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణాన్ని 20 జోన్లుగా విభజించి ప్రతి జోనుకు ఒక పంచాయతీ కార్యదర్శిని ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించి.. వారికి సిబ్బంది, శానిటేషన్ పరికరాలు ఇస్తామని తెలిపారు. వీరు అందరూ ఈ నెల 13 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు వేములవాడలో సేవలు అందించాలని సూచించారు. పార్కింగ్, ఇతర ప్రాంతాల్లో చెత్తాచెదారం నిలువ ఉండకుండా చూడాలని ఆదేశించారు. జాతర ప్రదేశాల్లో స్వచ్ఛంగా.. పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పారిశుధ్య పనులు చాలా కీలకమని, అందరూ సమన్వయం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు.కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, డీపీఓ షరీఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అవగాహన పెంపొందించాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ల ఆవిష్కరణ

**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి - 09 (ప్రజాబలం ప్రతినిధి)**ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



(ఆర్బీఐ) ఆద్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారం సంద ర్భంగా రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ) సభ్యుల సమక్షంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జనాభాలోని వివిధ వర్గాలలో ఆర్థిక అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారాన్ని అమలు చేస్తుందని వివరించారు. ఈ నెల 09 వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కేవైసీ - సురక్షిత బ్యాంకింగ్‌కు మీ మొదటి అడుగు అనే థీమ్‌తో పాటించాలని ప్రతిపాదించారని తెలిపారు. నో యువర్ కస్టమర్ (కేవైసీ), సెంట్రల్ కేవైసీ రిజిస్ట్రీ (సీకేవైసీ,కేవైసీ సంబంధిత మోసాలు మనీ మ్యూలింగ్‌కు వ్యతిరేకంగా జాగ్రత్తలతో సహా, ఖాతా క్రమశిక్షణను పాటించడం, ప్రజలలో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) సమన్వయంతో జిల్లాస్థాయిలో అనేక ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.ఆర్బీఐ, బ్యాంకులు ఎప్పుడూ మెయిల్‌లు, ఎస్ఎంఎస్ లు పంపదు లేదా బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు మొదలైన వ్యక్తిగత సమాచారాన్ని అడిగే కాల్‌లు చేయదని స్పష్టం చేశారు. వివిధ సోషల్ మీడియాల ద్వారా మొబైల్ ఫోన్లకు వచ్చే ఆఫర్లు, లింకులు, ఫోన్లకు స్పందించ వద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు తదితరులు ఉన్నారు.

# 11న వేతనంతో కూడిన సెలవు

## - జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ఈ నెల 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని 3 మున్సిపాలిటీ లు, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వాణిజ్య, దుకాణం, వ్యాపార సంస్థలలో పని చేసే కార్మికులకు, ప్రభు త్వ, ప్రైవేటు రంగాలలో పనిచేసే ఉద్యోగులు, సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష సోమవారం తెలిపారు. దీనికి జిల్లాలోని దుకాణ, వాణిజ్య సంస్థల యజమాను లకు, వ్యాపార సంస్థల యజమానులు సహకరించాలని ఆయన తెలిపారు. ఎన్నికలు 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ జరిగే సమయంలో షిఫ్ట్ లో ఉన్న ఉద్యోగులకు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు సిబ్బందికి కూడా తప్పనిసరి గా వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ షాప్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1988 చట్ట ప్రకారము యజమాను లు తప్పనిసరిగా మూసివేసి కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

# యువతకు క్రీడలు మానసిక ఉల్లాసము, శారీరక దారుఢ్యం



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 9 ఫిబ్రవరి 2026**మణికొండ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యములో ఇనుప ఖనిజ సంస్థ నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మరియు అత్తాపూర్ లో పేరు ప్రఖ్యాతలు గాంచిన జర్మంటన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో అల్కాపురి జయశంకర్ పార్కు మరియు మహాత్మా గాంధీ పార్కులలో ఆదివారం రోజున ప్రతిష్టాత్మక తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ 2026 నిర్వహించడం జరిగినవనీ అసోసియేషన్ ముఖ్య సలహా దారుడు అందె లక్ష్మణ్ రావు తెలియ పరచారు. ఈ సందర్భముగా తెలంగాణ నలు మూలల నుండి క్రీడా పోటీలలో మణికొండ, కానీపర్తీ బంగారు బాయ్స్, గాయత్రి నగర్, బి.హెచ్.ఈ.ఎల్, గట్టుప్పల్, ఖమ్మం, బానుర్, హనుమకొండ, కూకట్ పల్లి, వరంగల్, కరీంనగర్, వనస్థలిపురం, వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం తది తర ప్రాంతాల ఆటగాళ్లు పాల్గొనడం జరిగినది. ఉదయం 8 గంటలకు మొదలైన పోటీలు రాత్రి 10 గంటల వరకు కొనసాగి మొదటి స్థానం విజేతగా వరంగల్, ద్వితీయ స్థానంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు, మూడవ స్థానంలో కానిపర్తి బంగారు






బాయ్స్, నాలుగవ స్థానం మణికొండ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ వారు దక్కించు కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ముఖ్య కార్యదర్శి రమణ, ఎన్.ఎం.డి.సి ప్రతినిధిగా శాస్త్రి, జర్మంటన్ హాస్పిటల్ ప్రతినిధి సంతోష్ కుమార్ లతో పాటు స్థానిక గ్రేటర్ అల్కాపూర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉత్తం కుమార్ రెడ్డి, మాజి కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్ లు పాల్గొన్నారని, యువత చదువుతో పాటు క్రీడలను ఆదర్శంగా తీసుకోవాలని, క్రీడలలో రాణించాలని అందువలన మానసిక ఉల్లాసముతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందని వారు సందేశాత్మక హితవు పలికి నారనీ అసోసియేషన్ కార్యదర్శి వాసిరెడ్డి శ్రీనివాస్, హరిహర నాథ్ రెడ్డి, రమేశ్, గోల్కొండ రాజు, రామ్ రెడ్డి తది తదితరులు తెలియ జేసినారు.

# చికిత్స పొందుతూ మృతి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 :** లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన నాతరి ప్రశాంత్ అనే 30 సంవత్సరాల యువకుడు కరీంనగర్ ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందాడు.మృతుని తల్లి ఒక బ్యాంకులో మరి కొంతమందితో కలిసి గ్రూపులోని తీసుకుంది.గతేడాది డిసెంబర్లో గ్రూపులో డబ్బులు చెల్లించాల్సి ఉండగా,మృతుని తల్లి గ్రూప్ సభ్యురాలు అయిన కొండ సువర్ణకు చెల్లించింది.డబ్బులు చెల్లించిన తర్వాత కూడా మీ అమ్మ గ్రూప్ డబ్బులు చెల్లించాలని చెప్పగా మృతుడు ఫోన్ పే ద్వారా చెల్లించాడు. ఇద్దరు చెల్లించడంతో మృతుడు ఒకరి డబ్బులు ఇవ్వాలని అక్కడే ఉన్న మరో సభ్యురాలు దాసరి సంధ్య నువ్వేంది డబ్బులు అడిగేది అని మృతుని పైకి గొడవకు దిగింది.అక్కడే ఉన్న వాళ్ళ బంధువులు బైరం కృపాకర్, బైరం దినాకర్ అనువారు కర్రలతో దాడి చేయగా చుట్టుపక్కల వారు ఆపి ఇంటికి పంపించారు.అదేరోజు మృతుడు పని నిమిత్తం ఇంటి నుండి బయటకు రాగా అప్పటికే బయట కాపు కాస్తున్న దాసరి సురేష్,బైరం దినకర్,బైరం కృపాకర్,దాసరి సంధ్య అనే నలుగురు మృతునిపై దాడి దాడి చేయగా కిందపడిపోవడంతో స్థానికులు గమనించి లక్షెట్టిపేట ప్రభుత్వ చికిత్స నిమిత్తం తరలించారు.ఆ గొడవ జరిగినప్పటి నుండి మృతుడు విషయాన్ని మనసులో పెట్టుకొని ఎప్పుడు బాధ పడుతూ ఉండేవాడు.అదే క్రమంలో నిన్న (గొడవ జరిగిన 2నెలల 6రోజుల తర్వాత)మృతుడు ఇంట్లో బాధపడుతూ అశ్వస్థతకు గురి అయి కళ్ళు తిరిగి కిందపడిపోగా కుటుంబ సభ్యులు లక్షెట్టిపేట ప్రభుత్వ తరలించి పదమ చికిత్స అనంతరం సీరియస్ గా ఉండటంతో స్థానిక సాయి సంజీవని ఆసుపత్రికి, అక్కడినుండి మంచిర్యాల ఆసుపత్రికి అక్కడి వైద్యుల సూచన మేరకు ప్రతిమ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స కోసం చేర్పించారు.ప్రతిమ ఆస్పత్రిలో మృతుని కండిషన్ సీరియస్ గా ఉందని బ్లడ్ క్లాట్ అయిందని వైద్యులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా వైద్యుల పరీక్షించి చనిపోయినట్లు ధ్రువీకరించినారు. మృతుడు రెండు నెల్ల క్రితం పైన తెలిపిన నలుగురు కొట్టడం వల్లే బ్లడ్ క్లాట్ అయి చనిపోయినట్లు అనుమానం ఉందని మృతుని తల్లి నాతరి భాగ్య ఫిర్యాదు చేయగా లక్షెట్టిపేట ఎస్సై గోపి సురేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుద్దపెల్లి సునీత సుశీల్ భారీ మెజార్టీతో గెలిపించండి

## గడప గడపకు ఎమ్మెల్సీ పురాణం సత్తీష్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 :** గౌరవ మంత్రి వర్యులు వివేక్ వెంకట స్వామి బలపరిచిన 9వ వార్డు అభ్యర్థి సుద్ధపెల్లి సునీత సుశీల్ గార్లను గెలిపించాలని గడప గడపకు ప్రచారం చేసిన చెన్నూరు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ 9వ వార్డు ఇంచార్జ్ పడాల మహేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హేమంత్ రెడ్డి దానం కిరణ్ మధు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై బి.ఆర్.ఎస్ నాయకుల పాదయాత్ర



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 9 ఫిబ్రవరి 2026**మీ సమస్య – మా బాధ్యత, ప్రజలతో – ప్రజల కోసం చేపట్టిన భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ఆదివారం రోజున సుందర్ గార్డెన్ పరిసర ప్రాంతాలలో పర్యటించడం జరిగిన దరిమిలా ఫంక్షన్ హాల్ వారు పార్కింగ్ సౌకర్యం కల్పించని కారణముగా ఫంక్షన్ హాల్ కు వచ్చిన వాహన దారులు తమ వాహనాలను రోడ్లపై నిలిపి ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తూ కొన్ని సందర్భాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. దీనివలన సుందర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ చుట్టు పక్కల నివసిస్తున్న ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. షిరిడి సాయి నగర్ లో అమృత సంస్థ వారు 60 ఫ్లాట్లతో బహుళ అంతస్తు సముదాయం నిర్మాణానికి హెచ్.ఎం.డి.ఏ వారు అనుమతి పత్రం జారీ చేసినట్టు తెలియ వచ్చింది. ఈ అనుమతి పత్రం జారీ చేసే ముందు కనీస మౌలిక సదుపాయాలు, త్రాగు నీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, ట్రాఫిక్ సరిపడా రోడ్డు ఉన్నాయా లేదా అని తెలుసు కోకుండా హెచ్.ఎం.డి.ఏ వారు గుడ్డిగా అనుమతి పత్రం జారీ చేశారు. దీని కారణంగా రాబోయే కాలంలో స్థానికంగా ఉన్న ప్రజలకు సరిపడా మౌలిక సదుపాయాల కల్పనలేని కారణముగా తీవ్ర ఇబ్బందులు గురయ్యే పరిస్థితి ఉంది. ఇక భారీ వాహనాలు 24 గంటలు తిరుగుతున్న కారణముగా ప్రస్తుతం ఉన్న రోడ్డు అధ్వాన్న పరిస్థితికి చేరుకుంది. కావున అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడి ప్రజా అవసరాలకు అనుగుణంగా పనిచేయ గలరని మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది. ఇక 20 ఫ్లాట్లతో అభినందన సంస్థ వారు నిర్మిస్తున్న బహుళ అంతస్తు సముదాయానికి కనీస భద్రత ప్రమాణాలు పాటించని కారణముగా వాహన దారులు ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉంది. ఇట్టి రెండు నిర్మాణ సంస్థలు తమ వద్ద పని చేసే కార్మికులకు మరుగుదొడ్లు నిర్మించని కారణముగా సుందర్ గార్డెన్ కి ఇరువైపులా ఉన్న రోడ్లలో బహిరంగ మల మూత్ర విసర్జనలు జరుగు తున్నాయి. ఈ విషయమై స్థానికులు సంబంధిత మున్సిపల్ శాఖ వారికి పలుమార్లు అభ్యర్థించినను స్పందన కరువైందని వాపోయారు. నిర్మాణ సంస్థలు పని ప్రారంభించక ముందే తమ దగ్గర పని చేసే కార్మికుల కొరకు చట్టరీత్యా తప్పని సరిగా మరుగుదొడ్లు నిర్మించ వలసి ఉండగా స్థానిక అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నిర్మాణ సంస్థలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. అట్లాగే ఇక్కడ కుక్కల బెడద తీవ్రముగా ఉన్నదని స్థానికులు చెబుతున్నారు. ఇందుకు మణికొండ శానిటేషన్ అధికారుల నిర్లక్ష ధోరణి ఉన్నదని స్థానికులతో కలసి రోడ్డులపై మూత్ర విసర్జన ఆపండి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండనీ, బహిరంగ మూత్ర విసర్జన వద్దు, పరిశుభ్రత ముద్దు అని సబ్య సమాజానికి అవమానం అనే నినాదాలతో పరిసర ప్రాంతాలలో పర్యటన చేయడం జరిగినదని బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, గుట్టమీద నరేందర్, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, సుమనళిని, జైరాం, బాబు రావు, శివ, శ్రీనివాస్, హుసన్, తిరుపతి, మహేష్, మహేందర్, సముద్రాల రమేష్, శేషాంత్, శేఖర్ తది తరులు పాల్గొని అధికారుల దృష్టికి తీసుకెళ్ళడ మయినది.

# ఎన్నికల సంఘం నిబంధనలు అమలయ్యేలా విధులు నిర్వర్తించాలి...

## పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన అవసరం-- అడిషనల్ కలెక్టర్ పాండు.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఎన్నికలలో అత్యంత కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని మైక్రో అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించాలని జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ సూచించారు,ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆయన హితవు పలికారు,మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలించేందుకు నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు,ఈ శిక్షణ కార్యక్రమానికి ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ హాజరై మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లు పరిశీలకులుగా మాత్రమే వ్యవహరించాలని,ఓటింగ్ మరియు కౌంటింగ్ రోజుల్లో పూర్తిస్థాయి ప్రక్రియను గమనించి, గమనించిన అంశాలపై నివేదికలను లిఖితపూర్వకంగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు తమ విధులు, బాధ్యతల పరిధిలోనే పనిచేయాలని సూచించారు,అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరించి ఆయా మున్సిపాలిటీల పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లకు బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు,పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై మైక్రో అబ్జర్వర్లు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని,అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను సమర్థవంతంగా పరిశీలించ గలుగుతారని అన్నారు,పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని, గమనించిన అంశాలను వెంటనే జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు,పోలింగ్ పూర్తయ్యే వరకు అన్ని అంశాలను జాగ్రత్తగా గమనిస్తూ ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు,మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ మైక్రో అబ్జర్వర్ల విధులు,బాధ్యతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు,ఈ శిక్షణ తరగతుల్లో ఎన్నికల శిక్షణల నోడల్ అధికారి రామాచారి,డీఈఓ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ నర్సింగ్, మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్, మైక్రో అబ్జర్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితీకి నిలువునా అన్యాయం

## కర్రీ శివ సుబ్బారావు దంపతుల కన్నీటి పర్యంతం.

## స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించుకుంటామన్న వార్డు ప్రజలు

సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడితే, కనీస గుర్తింపు లేకుండా వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తికి టికెట్ ఇచ్చి తమను అవమానించారని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ కర్రీ శివ సుబ్బారావు దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆదివారం సిపిఐ సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లు బీఆర్ఎస్ అరాచక పాలనలో అనేక ప్రలోభాలకు గురిచేసినా, ఎన్ని అవమానాలు ఎదురైనా కాంగ్రెస్ జెండాను వీడకుండా నిలబడిన తమకు, నేడు పార్టీ పెద్దలు వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఏ సంబంధం లేని వ్యక్తికి గంటల వ్యవధిలో టికెట్ ఇచ్చి తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని వాపోయారు. అయితే, వార్డు ప్రజలు మాత్రం మేమున్నాం అంటూ భరోసా ఇచ్చారు. నిస్వార్థంగా సేవ చేసిన శివ సుబ్బారావును స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించుకుంటామని ఏకగ్రీవంగా తీర్మానించి మానవత్వాన్ని చాటుకున్నారు.కార్యకర్తల మనోభావాలను గౌరవించని పాలకులకు ఓటుతో బుద్ధి చెబుతామని, శివ సుబ్బారావును భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు ప్రతిజ్ఞ చేశారు. కన్నీటి పర్యాంతం అవుతున్న శివ సుబ్బారావు దంపతులను వార్డు ప్రజలు ఓదార్చారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డి, గరినే కోటేశ్వరరావు, దానాల వెంకయ్య, కంబాల రంగ, శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి, అఖిలేష్ రెడ్డి, బండారు భాస్కర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి9:** ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్.రవి,జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ ప్రజల నుండి 118 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలను సంబంధిత అధికారులు త్వరగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

**పరకాల పట్టణాభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీతో సాధ్యం**

**మోసపూరిత బిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకుల మాటలను నమ్మవద్దు**




**పరకాల మండలం ప్రజాబలం న్యూస్ ఫిబ్రవరి9:** సోమవారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలు,అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుకి ఓటు వేయాలని అన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మవద్దని, గత ప్రభుత్వ పాలకుల వలనే పరకాల పట్టణం వెనుకబడిందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని,ప్రజల కష్టసుఖాల్లో తోడు ఉండే అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు.పట్టణంలో సిసి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీరు మరిన్ని వసతులతో మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 వంట గ్యాస్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ చీరలు, తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు.

# పరకాల పురపాలక ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ పూర్తి

**జిల్లా ఎన్నికల పరిశీలకులు శివ కుమార్ నాయుడు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమక్షంలో మూడో ర్యాండమైజేషన్**



**హనుమకొండ జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి9:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల పురపాలక ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ను సోమవారం పూర్తి చేశారు.జిల్లా ఎన్నికల పరిశీలకులు కె.శివ కుమార్ నాయుడు,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ స్నేహ శబరీష్ సమక్షంలో ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు.పరకాల పురపాలక సంఘంలో 22వార్డులకు ఈ నెల 11న ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఎన్నికల విధులను నిర్వర్తించే పోలింగ్,అదనపు పోలింగ్ అధికారులు,ఓపీవోల ఆయా వార్డులకు ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.22 వార్డులకు 44 పోలింగ్ కేంద్రాలు ఉండగా 44మంది పోలింగ్ అధికారులు, అదనంగా తొమ్మిది మంది (ఇరవై శాతం)మొత్తంగా 53మంది, అదనపు పోలింగ్




అధికారులు 44 మంది (ఇరవై శాతం) అదనంగా కలిపి 53మంది,ఓపీవోలు 132 మంది,అదనంగా ఇరవై శాతం కలిపి 158మంది,అదేవిధంగా రిజర్వు సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు చేశారు.ఈ సందర్భంగా పరకాల పురపాలక కమిషనర్ అంజయ్య,టౌన్ ప్లానింగ్ అధికారి సుష్మ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలపై నిషేధం

**-పోలింగ్,కౌంటింగ్ సందర్భంగా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలి.**

**-జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ స్నేహ శబరిష్**



**హన్మకొండ జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి9:** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న పరకాల మునిసిపల్ పరిధిలో సోమవారం (ఫిబ్రవరి 09వ తేదీ) సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని,ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు.48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై పట్టణాలలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు,పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం షాపులను,కల్లు దుకాణాలను మూసివేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈ నెల 13న కూడా మద్యం,కల్లు దుకాణాలు మూసివేయాలని,కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రై డే అమలు లో ఉంటుందని తెలిపారు.

# మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ చివరి సమావేశం

**కార్పొరేటర్లు, అధికారుల సమష్టి కృషితో అనేక కార్యక్రమాలు చేపట్టామన్న మేయర్**

**మేయర్ పదవీ కాలం పూర్తి కావడంతో విజయలక్ష్మిని సన్మానించిన అధికారులు, కార్పొరేటర్లు**

**కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలను చాలా వరకు పరిష్కరించామన్న జీహెచ్ఎంసీ కమిషనర్**

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ చివరి సమావేశం నిర్వహించారు. అజెండా అంశాల్లోని 9 ప్రతిపాదనలకు, 11 అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.

ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, నగర కార్పొరేటర్లు, అధికారుల సమష్టి కృషితో ఐదేళ్లలో నగరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. తన పదవీ కాలంలో కమిషనర్, అధికారులు ఎంతో సహకారం అందించారని, ఇది మరిచిపోలేనని అన్నారు. మేయర్ పదవీ కాలం పూర్తి కావడంతో విజయలక్ష్మిని ఆమె ఛాంబర్‌లో సన్మానించారు.




కాగా, ఇటీవల అహ్మదాబాద్, రాజ్‌కోట్ పురపాలక సంఘాల్లో మేయర్ ఆధ్వర్యంలో పర్యటించిన కార్పొరేటర్ల బృందం నివేదికను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు అందించింది. స్టాండింగ్ కమిటీ ఆమోదించిన పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ కర్ణన్ అన్నారు. కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలను చాలా వరకు పరిష్కరించామని అన్నారు.

# తగ్గినయాసంగి వరి సాగు

**సింగూరు ప్రాజెక్టు మరమత్తులతో యాసంగికి క్రాప్ హాలిడే**

**బోరు బావులు చెరువు ఆయకట్టు సాగు వైపు మొగ్గు**



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 9 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండల పరిధిలో గల, సింగూరు ప్రాజెక్టుకు మరమత్తుల కారణంగా, పంట విరామం ( క్రాప్ హాలిడే ) ప్రకటించడంతో, నియోజకవర్గంలో యాసంగి సాగు తగ్గింది, కేవలం బోరు బావులు ఉన్న రైతులే, వరి నాట్లు వేస్తున్నారు, పది ఏళ్లుగా సింగూరు సాగునీటితో, ఏట రెండు పంటలు పండించిన రైతులు, ఈ యాసంగిలో మరమ్మతుల వల్ల, నీటి పారుదల శాఖ అధికారులు, క్రాప్ హాలిడే ప్రకటించడంతో, బోరు బావులు, చెరువు హాదెరువు, మంజీరా నది పరివాహకంలో ఉన్న రైతులు, మాత్రమే వరి సాగు చేస్తున్నారు, దీంతో సగానికి పైగా పంట విస్తీర్ణం తగ్గిందని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు చెబుతున్నారు, వేసవి కావడంతో, విద్యుత్ సరఫరాలో, జరిగే అంతరాయాన్ని దృష్టిలో పెట్టుకొని, సాగు విస్తీర్ణం తగ్గించామని, రైతులు తెలిపారు, కొందరు రైతులు, ఆరుతడి పంటలు వేసిన, ఎక్కువమంది రైతులు వరి పంటకే మొగ్గు చూపారు బీళ్ళుగా మారిన కాలువ ఆయకట్టు సింగూరు మరమతుల దృష్ట్యా, క్రాప్ హాలిడే ప్రకటించడంతో, ఆయకట్టు అంతా బీళ్ళుగా దర్శనమిస్తున్నాయి, గత 10 ఏళ్లుగా,40 వేల ఎకరాల వరకు, రెండు పంటలతో కళకళలాడిన నేల, నేడు బిళ్ళుగా దర్శనమివ్వడంతో, రైతులు ఆందోళన చెందుతున్నారు, మరమ్మతులు రెండేళ్ల, పాటు సాగుతుండడంతో, అంతవరకు మా భూములు బిళ్ళ గానే మారుతాయి అని, రైతులు ఆవేదన చెందుతున్నారు.....



# తీర్థయాత్రికుల కొరకు ప్రత్యేక రైళ్ళు

## ఐ.ఆర్.సి.టి.సి.టూరిజం సికింద్రాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి.వెంకటేష్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 :తీర్థ యాత్రలకు వెళ్ళే వారి కోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఐ.ఆర్.సి.టి.సి.టూరిజం సికింద్రాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి యం. కృష్ణమూర్తి, రైల్వే శాఖ అధికారులతో కలిసి రైల్ టూర్ ప్యాకేజెస్ సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం మార్చి 21, ఏప్రల్ 14 తేదీ లలో 2 ప్రత్యేక ప్యాకేజీలను “భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు” ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్యాకేజీలో మార్చి 21వ తేదీన ప్రారంభమై 28వ తేదీ వరకు దివ్యదక్షిణయాత్ర జ్యోతిర్లింగంతో (రాజ్గదీ+53)(తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు) ఉంటుందని. ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14 వేల 700 రూపాయలు, 3 ఎ.సి. ధర 22 వేల 300 రూపాయలు, 2 ఎ.సి. ధర 28 వేల 700 రూపాయలుగా ఉంటుందని తెలిపారు. ఈ యాత్ర సికింద్రాబాద్, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా కొనసాగుతుందని తెలిపారు. 2వ ప్యాకేజీలో ఏప్రల్ 14వ తేదీన ప్రారంభమై 24 వ తేదీ వరకు సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర (రాజ్గదీ+55): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ ఓంకారేశ్వర్) ద్వారక (నాగేశ్వర్), సోమనాథ్ (సోమ్నాథ్), పూణే (భీమశంకర్), నాసిక్ (త్రయంబకేశ్వర్), ఔరంగాబాద్ (గ్రీష్ణేశ్వర్) ఉంటుందని, ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 17 వేల 600 రూపాయలు, 3 ఎ.సి. ధర 26 వేల 700 రూపాయలు, 2 ఎ.సి. ధర 34 వేల 600 రూపాయలుగా ఉంటుందని తెలిపారు. ఈ యాత్ర సికింద్రాబాద్, కామారెడ్డి ;నిజామాబాద్ ధర్మాబాద్; ముద్ఖేడ్ హజూర్ సాహిబ్ నాందేడ్;పూర్ణ మీదుగా కొనసాగుతుందని తెలిపారు. రైలు,బస్సు,హోటల్,అన్ని భోజనాలు(ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం,రాత్రి భోజనం),వాటర్ బాటిల్,టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు,(అదనపు ఖర్చు లేదు), ప్రయాణ భీమా, రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగా ఉచితమని తెలిపారు. ప్రతి రైలులో 639 మంది ప్రయాణికులు ఉంటారని, ప్రతి 70 మందికి ఇద్దరు సమన్వయకర్తలు అందుబాటులో ఉండి అన్ని సౌకర్యాలు సమకురుస్తారని, కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్, రైలులో సి.సి. కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలిపారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030727, 9281030759 లకు సంప్రదించాలని, మరిన్ని వివరాలకు www.irctctourism.com వెబ్ సైట్ లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్






ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08 : 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ.,ఎ.పి.ఓ.లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ... 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరుగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిసిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ రోజున ఓటింగ్ సంబంధిత ప్రతి నమూనాను పూర్తిగా నింపాలని, పోలింగ్ నిర్వహణ ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. 11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే),13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 4క్రీడలతో మానసిక, పని ఒత్తిళ్లను అధిగమించవచ్చు

# టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి

తిరుపతి, 2026 ఫిబ్రవరి 09 ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీల ప్రారంభంశ్రీవారి దర్శనార్థం లక్షలాది భక్తులకు నిత్యం విశేష సేవలు అందిస్తున్న టిటిడి ఉద్యోగులు ఎదుర్కొనే మానసిక మరియు పనిఒత్తిడులను క్రీడల ద్వారా సమర్థంగా అధిగమించవచ్చని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు సోమవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని పరేడ్ మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఈవో, ఉద్యోగులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు ఉన్నతాధికారులతో కలిసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, బెలూన్లు మరియు శాంతి కపోతాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిటిడి ఉద్యోగులు రోజువారీ జీవితంలో ఏదో ఒక క్రీడను అలవాటు చేసుకుంటే ఒత్తిళ్లను అధిగమించడంతో పాటు మరింత ఉత్సాహంతో, బాధ్యతతో విధులు నిర్వర్తించగలరని తెలిపారు. క్రీడలు జీవితం యొక్క భాగమైతే శారీరక ఆరోగ్యంతో పాటు ఉల్లాసం, సమయపాలన, ప్రణాళికా దృక్పథం, సానుకూల ఆలోచన, మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, కార్యనిర్వహణ నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు, సంక్షోభ నిర్వహణ సామర్థ్యం మరియు అందరిని కలుపుకుని ముందుకు సాగే తత్వం అలవడతాయని చెప్పారు. మన ఆలోచనలకు అనుగుణంగానే మన ప్రవర్తన ఉంటుందని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, మానసిక వికాసం దృష్ట్యా 1977 సంవత్సరం నుంచి ప్రతి ఏడాది ఉద్యోగుల క్రీడాపోటీలను నిర్వహిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగి రోజూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అదనపు ఈవో వాలీబాల్ మ్యాచ్‌తో క్రీడాపోటీలను ప్రారంభించారు. పురుషులు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక ప్రతిభావంతులు, సీనియర్ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ క్రీడల్లో టగ్ ఆఫ్ వార్, చెస్, వాలీబాల్, క్యారమ్స్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, షటిల్, టెన్నిస్ తదితర అంశాలు ఉన్నాయి.

# మర్పల్లి లో మళ్లీ కలిసిన ఎం.వి ఫౌండేషన్ బలగం



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 9 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి లొ మళ్లీ కలిసిన ఎంవీ ఫౌండేషన్ బలగం 30 సంవత్సరాల క్రితం ఐదు రాజులేని సూత్రాలపై పిల్లలు బడికి పెద్దలు పనికి పిల్లలు పూర్తి కాలము బడిలో ఉండాలి బాల్యం పిల్లల హక్కు కంపెనీలో కానీ కార్ఖానాలో కానీ అగ్గిపెట్ట తయారీలో కానీ సేన్ల సిలకలో పని కానీ చెల్లిని ఆడిపించడం కానీ ఇలాంటి పనులు చేసిన పైటు 18 ఇయర్స్ పిల్లలందరూ పూర్తి కాలపు బడిలో ఉండాలని రాజు లేని సూత్రాలు ఆదర్శంగా తీసుకొని పకడిబందీగా వీధిలోకి వచ్చి విధులు నిర్వహించిన ఎం.వి ఫౌండేషన్ కార్యకర్తలు మళ్లీ మర్పల్లి జెడ్ పి హెచ్ ఎస్, కలవడం చాలా సంతోషంగా ఉందని స్టేట్ కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు 30 సంవత్సరాల క్రితం బడి బయట ఉన్న పిల్లల సర్వేలు చేసి పిల్లలందరూ బడిలో ఉండాలని బడి బయట ఉన్న పిల్లల కొరకు క్యాంపులు ఏర్పాటు చేయడం నాణ్యమైన విద్య అందించడం తరగతికి తగిన సామర్థ్యాలు అందించడం బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలని బాల్యం పిల్లల హక్కు అని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని గ్రామాల్లో సర్పంచ్లతో మహిళా సంఘాలతో గ్రామపంచాయతీ సభలలో అనేక విధాలుగా ఆటలతో పాటలతో వీధి నాటకాలతో విద్యకు ఉన్న ప్రాముఖ్యతను గ్రామాల్లో ఉన్న తల్లిదండ్రులకు తెలియపరుస్తూ చిన్నతనంలో పెళ్లిళ్లు చేయకూడదు పెళ్లిలు చేయడం వల్ల రెక్క



బొక్క ముదరకముందే పిల్లల పెళ్లిళ్లు చేసి పేదో లను చేస్తున్నాం 30 ఏళ్లు రాకముందే ముసలితనం వచ్చేసి ఆటలాడే వయసులోనే ఆ తల్లి ఒక బిడ్డకు జన్మనిచ్చి ఆరోగ్యాన్ని కోల్పోయి విద్యను కోల్పోయి ఆటలాడే వయసులో బాల్యాన్ని కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉండడం గమనించి పిల్లలందరూ బడిలో ఉండాలని పిల్లల హక్కులపై పోరాడిన గొప్ప నాయకురాలు గొప్ప మనసున్న తెలంగాణ తల్లి శాంతా సీనా చేపట్టిన గొప్ప కార్యక్రమం ఆనాడు పిల్లలచే పని చేయించుకొని పెద్దలను కూర్చోబెట్టడం సరికాదని పిల్లలు పూర్తి కాలము బడిలో ఉండాలని ఒక నినాదంతో వస్తున్నాం వస్తున్నాం పిల్లలం ఆ రేపటి లోకం మాదే మాదే అంటూ గొప్ప గర్జన చేసి కమ్యూనిటీ లోకి వెళ్లి ఎంతో మంది పిల్లలకు విద్యను అందించి స్వేచ్ఛను అందించి బాల్యాన్ని అందించి బంధకాల నుండి విడిపించిన గొప్ప సంఘసంస్కర్త అయిన శాంత శీన అమ్మగారికి ప్రభుత్వం గుర్తించి ఢిల్లీలో బాలల హక్కుల చైర్పర్సన్ రామన్ మెగా చేసే అవార్డు గ్రహీతగా ప్రకటించి ఆనాడు అవార్డు అందుకున్న గొప్ప వ్యక్తి శాంత శీన అమ్మగారు ఆమె చేసిన ఇంత మంచి కార్యక్రమం ద్వారా అనేక మంది పిల్లలు విద్యావంతులు అనేకమంది పిల్లలు ఆరోగ్యవంతులు అనేకమంది పిల్లలు బాల్యాన్ని కోల్పోకుండా కంపెనీలలో ప్రైవేటు జాబులలో కానిస్టేబుల్ లు గా డాక్టర్లుగా ల్యాబ్ టెక్నీషియన్లుగా కంప్యూటర్ ఆపరేటర్లుగా ఇలా అనేక రంగాల్లో పిల్లలు అభివృద్ధిలోకి వచ్చినట్టు చూస్తా ఉన్నాం అలాంటి కార్యక్రమాల్లో విధులు నిర్వహించిన పూర్వ ఎంబి ఫౌండేషన్ కార్యకర్తలు 30 సంవత్సరాల తర్వాత మళ్లీ కలవడం ఆ మధురమైన జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం ప్రజెంట్ గా చేస్తున్నటువంటి కార్యక్రమాలను రివి చేసుకుంటూ ఒకరికొకరు ప్రేమతో సంతోషంగా పలకరించి కౌగిలించుకొని హ్యాపీగా వన్డే ప్రోగ్రాం లో పాల్గొన్నట్టు తెలిపారు ఇది ఈరోజుతో అయిపోయే కార్యక్రమం కాదు నిరంతరం మనం ఉన్నంతవరకు పిల్లల హక్కులకు ఎక్కడ భంగం కలిగిన వెంటనే స్పందించి మరల గ్రామానికి వెళ్లి పిల్లల కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని ఈనాడు మరల ఆ పిలుపును స్వీకరించిన మర్పల్లి మండల కార్యకర్తలు ఆనందం వ్యక్తపరిచారు ఎం.వి ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లో మండలాల్లో సమాజంలో మంచి గౌరవం మర్యాద ప్రేమ అనురాగాలు ఆప్యాయతలు ఇవి డబ్బులు పెడితే దొరికేవి కావు కానీ ఒక వంద 200 ఎకరాల పొలం ఉన్న వ్యక్తికి కూడా ఇలాంటి గౌరవం ఉందో లేదో కానీ ఆనాడు ఫౌండేషన్ లో కార్యకర్తగా పనిచేసిన కార్యకర్తకు అంతటి గౌరవం ఈనాటికీ ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్ జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్ గౌడ్ ,మండల ఇన్చార్జీలు బిక్షపతి ,శంకర్ ,బిక్షపతి వెంకటేష్ గౌడ్ ,ప్రకాష్ ,డాక్టర్ పిలక్ష్మణ్ ,మరియు వినోద, విట్టల్ రెడ్డి, సిఆర్పి మల్లారెడ్డి,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఒకరినొకరు కలిసి మళ్లీ ఆ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని వన్డే హ్యాపీ సమావేశంలో పాల్గొన్నట్టు తెలిపారు

## మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా ప్రశాంత వాతావరణం లో జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి: జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత నోడల్ అధికారులతో మినీ సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించారు. డిస్ట్రిబ్యూషన్, పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియల పై సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడ లలో నిర్వహించనున్న ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన పోలింగ్ సిబ్బంది పంపిణీ (డిస్ట్రిబ్యూషన్), పోలింగ్ నిర్వహణ , ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) ప్రతి దశను పూర్తి పారదర్శకతతో, చట్టబద్ధంగా ,లోపాలు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు.

పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు, షామియానా వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని ఎన్నికల నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. పోలింగ్ సామగ్రి పంపిణీ సమయంలో చెక్‌లిస్టుల ప్రకారం సరైన పరికరాలు అందజేయాలని, పోలింగ్ రోజున ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా , గట్టి బందోబస్తు ఏర్పాట్లు ఉండేలా చూడాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను భద్రతతో స్ట్రాంగ్ రూంలకు తరలించి, కౌంటింగ్ రోజున నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు జరగాలని స్పష్టం చేశారు.

కౌంటింగ్ హాలులో టేబుల్ ఏర్పాటు, కౌంటింగ్ సిబ్బంది ఏర్పాట్లు, భద్రత చర్యలు, త్రాగునీరు ,కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బ్యారికేడ్లు వంటి భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని, కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులంతా బాధ్యతతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.

రేపు మంగళవారం ఎన్నికల అధికారులు సకాలంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు చేరుకొని తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఎన్నికల సామగ్రిని సరిచూసుకోవాలని ఉదయం 7.00 గంటలకే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, వివిధ శాఖల నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31 లోపు దేశంలో నక్సలిజం అంతం: అమిత్ షా

న్యూఢిల్లీ, మార్చి 31 లోపు దేశంలో నక్సలిజం అంతం అమిత్ షాదేశంలో వచ్చే మార్చి 31లోపు నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాజధాని రాయ్‌పూర్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని, మావోయిస్టుల నిధులను అడ్డుకోవడం, లొంగుబాటు చర్యలు, భద్రతా దళాల ఆపరేషన్స్, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలు వారి ప్రభావాన్ని గణనీయంగా తగ్గించాయని తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com